

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 30 | ఆగస్టు | 2025 | పేజీలు : 21

## మహిళా సంఘాల్లో ప్రతి మహిళ చేరాలి

ప్రతి మహిళకు అన్నగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క




**ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 29 (మేజర్ న్యూస్):** మహిళా సంఘాలలో ప్రతి మహిళా చేరాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. శుక్రవారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు, 33/11 విద్యుత్

మిగతా 2లో..

## గణపతి రూపంలో గణపేశ్వరుడు

పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ



గణపురం, రూరల్ ఆగస్టు 29 మేజర్ న్యూస్ సూర్య: కాకతీ యుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వినాయక చతుర్థి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యం లో గణపేశ్వరుడిని గణపతి రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడు వినాయక చతుర్థి నవరాత్రుల్లో స్వామి వారిని గణపతి రూపంలో అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ రకాల పూలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## తహశీల్దార్ పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

రెవెన్యూ శాఖలో కలకలం

2 లో



## యూరియా దొరకకపోవడంతో పత్తి చేను పీకేసిన పర్వతగిరి మండల రైతు



2 లో

## పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

సమాచార హక్కు చట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ. శ్రీనివాస్ రావు



4 లో

## ఊరి కోసం పదిలక్షల భూమి విరాళం

గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం ముందుకు వచ్చిన దాతలు

తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో విరాళం ఇచ్చిన దామెరుపుల రాజేశ్వర్ విజయ్ కుటుంబ సభ్యులు



3 లో

## నకిలీ పాస్ బుక్ తయారీ ముఠా గుట్టు రట్టు

దర్జాగా డబల్ లోన్ దందా... 16,90,000 రుణాలు స్వాహా

బ్యాంకులను బురిడీ కొట్టించిన మాయగాళ్లు

నకిలీ పాసుబుక్ లు,లాప్ టాప్,కంప్యూటర్ సెల్ ఫోన్ లు స్వాదీనం

ముగ్గురి అరెస్ట్ : మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు



2 లో

# మహిళా సంఘాల్లో ప్రతి మహిళ చేరాలి

మొదటి పేజీ తరువాయి..

ఉపకేంద్రం, ఇంచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం, వెంకటాపూర్ మండలం జవహర్ గ్రామంలోని మాడల్ పాఠశాలలో 4.5 లక్షల రూపాయలతో చేపట్టిన కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, 12 లక్షల రూపాయలతో చేపట్టనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులను, గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో 45 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు, దుంపిల్ల గూడెం గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన, పస్రా గ్రామంలో 55 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, కాలువలను, పస్రా గ్రామం లో ఓల్ బోడ్రాయ్ నుండి ముత్యాలమ్మ ఆలయం వరకు 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చెక్ డ్యాముల నిర్మాణ పనులతో నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా పశువులకు మీరు లభ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లోని మహిళలందరూ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా





ఎదగాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్నగా నిలుస్తూ 60 సంవత్సరాలు దాటిన మహిళలు సైతం సంఘాలలో చేరడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ గ్రూపుల అందరికీ ప్రభుత్వం వడ్డీ రుణాలను చెల్లించిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేసుకుంటున్న నిరుపేదలకు స్త్రీ శక్తి ద్వారా లక్ష రూపాయల రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని వివరించారు. మహిళా సంఘాలలో సభ్యురాలు అయిన మహిళ ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆమె కుటుంబానికి 2 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందజేస్తున్నదని, మహిళా సంఘాల సభ్యురాళ్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా చీరలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రం లోని ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భముగా చేయూత పెన్షన్ల పంపిణీ పోస్టల్ ద్వారా చేయుటకై రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ యాప్ తీసుకరావడం జరిగిందని, మండలాలకు సంబంధించిన గ్రామ పంచాయితీలలో పోస్టల్ ద్వారా చేయూత పింఛన్ల పంపిణీ జరుపుటకు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల నూతన ఫోన్లను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. పెన్షన్ దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పెన్షన్లను సకాలంలో పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను మంత్రి శాలువతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డిఆర్డిఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## యూరియా దొరకకపోవడంతో

## పత్తి చేను పీకేసిన పర్వతగిరి మండల రైతు

పర్వతగిరి (ఆగస్టు 29) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో యూరియా కొరత రావడంతో రైతుల తీవ్ర ఇబ్బందులు గత కొంతకాలంగా పడుతున్నారు. యూరియా బస్తాలు సకాలంలో అందకపోవడంతో విసుగు చెందిన ఉట్టి తండకు చెందిన భూక్య హేమ్లు కొడుకు బాలు తన సొంత భూమిలో వేసుకున్న పత్తి చేనును తన



కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం పీకేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వారం రోజులుగా యూరియా కోసం తిరుగుతున్న దొరకలేదని ఆయన వాపోయారు. యూరియా దొరకకపోవడంతో విసుగు చెందిన ఈ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని పర్వతగిరి గ్రామ మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు కోరినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతునే రాజుగా చేస్తానన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకు పండించుకోవడానికి కావలసిన యూరియాను కూడా ఇవ్వలేని స్థితిలో ఉందని వాపోయారు. ప్రభుత్వం ఇప్పుడైనా పట్టించుకోని రైతులకు యూరియాను అందుబాటులో వచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


## తహశీల్దార్ పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

## రెవెన్యూ శాఖలో కలకలం

ఖిలా వరంగల్, ఆగస్టు 29, మేజర్ న్యూస్: ఖిలా వరంగల్ తహశీల్దార్ బండి నాగేశ్వర్ రావు పై ఏసిబి ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘకాలంగా పని చేస్తున్న బండి నాగేశ్వర్ రావు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించడం రెవెన్యూ శాఖలో కలకలం రేపింది. హనుమకొండ, ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఇళ్ల పై ఏక కాలం లో ఏసీబీ బృందాలు దాడులు నిర్వహించారు. హనుమకొండ , ఖమ్మంలో సోదాలు చేసిన ఏసీబి అధికారులు 1.15 కోట్ల ఇల్లు, 1.45 కోట్ల 17.10 ఎకరాల వ్యవసాయ భూమి , 24 లక్షల బంగారు అభరణాలు, లక్ష విలువైన వెండి , 35 లక్షల 2 ఫోర్ వీలర్స్, 3 లక్షల విలువైన రిస్ట్ వాచెస్ సహా మొత్తం 5 కోట్ల కు పైగానే ఆస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఖిలా వరంగల్ తహశీల్దార్ గా పని చేస్తున్న బండి నాగేశ్వర్ రావు గతంలో హసన్ పర్తి, కాజీపేట తహశీల్దార్‌గా పని చేశారు.

## నకిలీ పాస్ బుక్ తయారీ ముఠా గుట్టు రట్టు

కురవి ఆగస్ట్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో పోలీస్ లు నకిలీ పాస్ బుక్ ల తయారీ ముఠా గుట్టు రట్టు చేశారు.శుక్రవారం కురవి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మహబూబాబాద్ డి ఎస్ పి తిరుపతి రావు రూరల్ సి ఐ సర్వయ్య కురవి ఎస్సై ల తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు .సమావేశం లో వివరాలు వెల్లడించారు.నిందితులు కురవి మండలానికి చెందిన ఏ 1 మూడ్ బాలాజీ వయస్సు 35 సంవత్సరాలు, కులం: లంబాడా, వృత్తి వ్యవసాయం, మచ్చ్యా తండా, ఏ2. బానోత్ హరికిషన్ వయస్సు: 45 సంవత్సరాలు, కులం: లంబాడా, వృత్తి వ్యవసాయం, కస్నా తండా, అమనగల్, మహబూబాబాద్ఏ 3,బానోత్ వర్జన్ వయస్సు: 36 సంవత్సరాలు, కులం: లంబాడ, వృత్తి వ్యవసాయం, గ్రామం ఓబ్లాపురం గ్రామం, జాఫర్గఢ్ మండల వాసులు ముగ్గురు కలిసి మండల లో కొంతమంది రైతులను మభ్య పెట్టి ఎక్కువ లోన్ ఇప్పిస్తామని బ్యాంకులనే బురిడీ కొట్టించారని తెలిపారు. దీనికి అవసరమైన పత్రాలకు,ఒక్కో పాస్ బుక్ కి 10000 రూపాయిలు వసూళ్లు చేసి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి దాని





ద్వారా యూనియన్ బ్యాంకు, కురవి బ్రాంచ్ లో ఒకరికి, యూనియన్ బ్యాంకు డోర్నకల్ బ్రాంచ్ లో ఆరుగురు కి, యూనియన్ బ్యాంకు, మహబూబాబాద్ బ్రాంచ్ లో ఒకరికి,కెనరా బ్యాంకు, మహబూబాబాద్ బ్రాంచ్ లో ముగ్గురికి ఇలా లోన్ రూ 16,90,000/- విలువ గల లోన్ లు స్వాహా చేశారని తెలిపారు.వీరంతా మరి కొంతమంది వ్యక్తులవి నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి వీటికి నకిలీ 1బి ,ఈ సి లు తయారు చేయడానికి కురవి మండలానికి రాగా పట్టుకున్నామని తెలిపారు.మరి కొంతమంది పరారీ లో వున్నారని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిందితుల నుండి 23 నకిలీ పాస్ బుక్ లు,లాప్టాప్ ,రెండు ప్రింటర్లు ,కంప్యూటర్ ,మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కార్యక్రమం లో కురవి ఏ ఎస్సై వెంకన్న, సిసి ఎస్ సీఐ హతీరామ్ నాయక్, సిసి ఎస్ ఎస్సై కుశ కుమార్ కురవి ఎస్సై సతీష్, ఏ ఎస్సై వెంకన్న ను డి ఎస్ పి అభినందించారు.

# ఊరి కోసం పదిలక్షల భూమి విరాళం

### గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం ముందుకు వచ్చిన దాతలు

### తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో విరాళం ఇచ్చిన దామెరుపుల రాజేశ్వర్ విజయ్ కుటుంబ సభ్యులు



సంగెం, ఆగస్టు 29 (మేజర్ న్యూస్ సూర్య ): మండలంలోని ముమ్మిడివరం గ్రామానికి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు ప్రభుత్వం కేటాయించగా ప్రభుత్వ భూమి గ్రామంలో లేనందున అదే గ్రామానికి చెందిన దామెరుపుల రాజేష్ విజయ్ కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిని మనస్ఫూర్తిగా విరాళం ఇవ్వడానికి ముందుకు వచ్చినారు. శుక్రవారం రోజు గ్రామంలో గ్రామ సభ స్పెషల్ అధికారి కార్యదర్శి పెద్ద మనుషుల గ్రామస్తుల సమక్షంలో సభ ఏర్పరచుకొని గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులను దాతల సహకారంతో చేపట్టి దానిద్వారా గ్రామపంచాయతీ నిర్మాణానికి బలపరుచుకోవచ్చని గ్రామస్తులు అనుకున్నారు. దాతలుగా ముందుకు వచ్చిన కుటుంబం గొప్ప మనసుతో రెండున్నర గుంటల భూమిని ప్రభుత్వానికి విరాళంగా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో కీర్తి శేషులు దామెరుపుల సారయ్య ఊర్మిళ పేర్లతోసుమారు 10 లక్షల విలువచేసే భూ స్థలాన్ని గ్రామ ప్రజల సమక్షంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం ఇచ్చి ఎంతో గొప్పతనం చాటుకున్నారు.

ఓ కుటుంబం తమ పెద్దమనసుతో గ్రామానికి విరాళం అందించి అందరికీ ఆదర్శంగా నిలిచింది అని గ్రామస్తులు అన్నారు.నలుగురికి ఉపయోగపడే గ్రామ పంచాయతీ కావటంతో 10 లక్షల విలువైన భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అందించారని గ్రామస్తులు అన్నారు. ఆ కుటుంబానికి దేవుళ్ళ ఆశీస్సులు కలకాలం ఉండాలని అన్నారు.



### గ్రామం ఎంతో అభివృద్ధి చెందాలి దాత దామెరుపుల రాజేశ్వర్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనంలో సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి కూర్చొని గ్రామ ప్రజలకు సంబం.దించిన ప్రభుత్వ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, జనన, మరణాల నమోదు వంటి అనేక పనులు నిర్వహిస్తారని, ఇది గ్రామం యొక్క పరిపాలనా కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీ భవనంలో చేసే పనులు గ్రామ ప్రజల కోసం ప్రభుత్వ పథకాలను అమలు చేయడం, స్థానిక పన్నులను వసూలు చేయడం, గ్రామ ఆస్తులను పర్యవేక్షించడం వంటివి నిర్వహిస్తారని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు చేయడం, సమస్యలను చర్చించడం వాటిని నిర్వహించడం వంటి పనులు చేపడతారని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన చర్యలు తీసుకోవడం,అంటు వ్యాధుల నివారణ, పారిశుద్ధ్యం పల్లె ప్రగతి, మెరుగుపరచడం వంటి బాధ్యతలు నిర్వహిస్తారని తాగునీటి సరఫరా, జనన, మరణాల నమోదు వంటి సేవలను అందిస్తారని ప్రజలకు ఎన్నో అవసరాలకు గ్రామపంచాయతీ భవనం గ్రామంలో ఉండడం ఎంతో అవసరమని మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో మా కుటుంబ సభ్యులందరం కలిసి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు . ప్రజలకు ఉపయోగపడే పని ఏదైనా నాకు తోచినంత సహాయం చేస్తానని గతంలో మా నాన్న ముమ్మిడివరం గ్రామ పంచాయతీకి భూస్థలం ఇస్తానని అప్పట్లో గ్రామ పెద్ద మనుషులకు చెప్పగా ఇప్పుడు అది నా చేతుల మీదుగా గ్రామ పంచాయతీ భవనానికి భూమి ఇచ్చి పదిమందికి ఉపయోగపడే పని చేసినందుకు మా నాన్న ఆత్మ శాంతిస్తుందని అతని గొప్ప మనసుతో నా చేతుల మీదుగా భూమిని దానం చేయడం నాకెంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.

# బడా బకాయి దారులే లక్ష్యం గా పన్ను వసూళ్లు చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్ల పురోగతి పై సమీక్ష




వరంగల్ టౌన్, ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య: బడా బకాయి దారులే లక్ష్యం గా పన్ను వసూళ్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్లో రెవెన్యూ అధికారులు సిబ్బంది తో పన్ను వసూళ్లు పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డ్ ఆఫీసర్ బిల్ కలెక్టర్ ప్రతిరోజు 10 గృహాల నుండి బిల్లులు తప్పక వసూలు చేయాలని, పెద్ద మొత్తంలో బకాయి పడి ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి పన్ను వసూళ్లు జరపాలని, వార్డు ఆఫీసర్లకు కూడా లాగిన్ లు ఇచ్చి నల్లా కలెక్షన్లను తనిఖీ చేయాలని, నల్ల కనెక్షన్ ఉందో లేదో పరిశీలించి ఉన్నట్లయితే సరి అయినదేనా నిర్ధారణ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యి ఇందిరమ్మ ఇళ్ల ఇప్పటివరకు నిర్మాణం మొదలు పెట్టని వారికి నోటీసులు ఇచ్చి అనుమతులు రద్దు చేయాలని, కొత్తవారు అర్హులు అయి ఇళ్ళు మంజూరు కానీ వారు ఉంటే వారి జాబితాను పంపించాలని తెలిపారు. మార్క్ ఔట్ ఇవ్వని వారివి వెంటనే మార్కింగ్ ఇవ్వాలని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రవీందర్, ఆర్ ఓ లు శ్రీనివాస్, షహజాది బేగం, ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు





# వార్డెన్ లక్ష్మీ సేవలు మరువలేనివి

### ఘన సన్మానం

### ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి

తాడ్వాయి ఆగస్టు 29మేజర్ న్యూస్ సూర్య : వార్డెన్ లక్ష్మీ సేవలు మరువలేనివని ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను తన 38 సంవత్సరాల ఉద్యోగ కాలంలో ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలలో స్థిరపడ్డారని ఆమె సేవలను కొనియాడారు. అనంతరం ఆమెనుశాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్,మాజీ సర్పంచులు ఇర్ప సునీల్ దొర,బెజ్జూరి శ్రీనివాస్,గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, అనుమాండ్ల రాజీ రెడ్డి,ఇర్ప వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ,ఎస్టీ కేసుల్లో సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతాం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**కలెక్టరేట్ లో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం**



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 29 మేజర్ న్యూస్ : జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో హనుమకొండ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలు, తీసుకున్న చర్యలు, పరిహారం తదితర అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు వెల్లడించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశం ప్రతి మూడు నెలలకోసారి నిర్వహిస్తామన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలను ఎజెండాలో పొందుపర్చుతామన్నారు. సమావేశంలో డిఆర్ఓ వై.వి. గణేష్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, ఈవి శ్రీనివాస్ రావు, చుంచు రాజేందర్, సింగారపు రవిప్రసాద్, హరి జవహర్ లాల్, రడపాక పరంజ్యోతి, ఆర్డీవో రాథోడ్ రమేష్, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఏసిపిలు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



గీసుగొండ ఆగస్ట్ 29 మేజర్ న్యూస్ (సూర్య) విశ్వవిఖ్యాత హాకీ క్రీడా కారుడు మేజర్ ధ్యాన్యచంద్ ను క్రీడాకారులు ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆటల్లో రాణించాలని గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చందా రమణాకర్ అన్నారు.శుక్రవారం ధ్యాన్యచంద్ జయంతి సందర్భంగా గేమ్స్ అండ్ స్పోరట్స్ అధికారి పులి ప్రసాద్, సహాయకులు యండి.ఇస్రాత్ సమక్షంలో కళాశాల విద్యార్థిని,విద్యార్థులతో జాతీయ క్రీడ దినోత్సవం ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం అందరు పాల్గొన్నారు.

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

### సమాచార హక్కు చట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ. శ్రీనివాస్ రావు




వరంగల్ , ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాలనలో పారదర్శ కత, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం 2005పై రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పి ఐ ఓ, ఆపిలెట్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్ లు పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర సమాచార కమిషనర్లు పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు. అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఇందులోని అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో వరంగల్ జిల్లా ఒకటన్నారు. పీఐవో అధికారులు ప్రజలకు సకాలంలో పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయ పరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాల నుండి 17వేల ఆర్టిఐ కేసులు పెండింగ్లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టి కేసులను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతోందని తెలిపారు. పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సదుద్దేశంతో వినియోగించుకోవాలన్నారు. అధికారులు చట్టం పట్ల భయం వీడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని తెలిపారు. ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు 4-1బి, సిటిజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయి అన్నారు. పారదర్శకత జవాబుదారీతనంతో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు , ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలని సూచించారు. జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూజిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యేలా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు . ఆర్టిఐ యాక్ట్ లో 31 సెక్షన్లు 6 చాప్టర్లు ఉన్నాయని, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. సామాన్య ప్రజలకు నిబంధనలకు లోబడి సమాచారం అందించాలని తెలిపారు. చట్టాన్ని పక్కాగా అమలు చేసేందుకు మే నెలలో కొత్త కమిషనర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో గత సంవత్సరం నుండి ఆపరిష్కృతంగా ఉన్న ఆర్టిఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు అధికారులకు ఆర్టిఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సమాచార హక్కు చట్టంపై పిఐఓ, జిల్లా ఆధికారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కరణ, పెండింగ్ గురించి తెలుసుకొని, పిఐఓ, అధికారుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్ వరంగల్ ప్రఖ్యాతి గాంచిన చేనేత డర్రి బహుకరించి శాలువ, మెమెంటోలతో సన్మానించారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి షేక్ సలిమ, అంకిత్ కుమార్ లు శాలువలతో సత్కరించారు. సమావేశం అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై ఆర్టీఐ కమిషనర్లు విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డిఓలు, వివిధ శాఖల పిఐఓ లు, అప్పీలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులు సమాజహితం కోసం పనిచేయాలి

**సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డి**

హనుమకొండ, ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య: జర్నలిస్టులు సమాజ హితం కోసం పనిచేయాలని రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డిలు అన్నారు. అధికారిక పర్యటన నిమిత్తం వరంగల్ కు విచ్చేసిన పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డిలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు.క్లబ్ కు వచ్చిన సీనియర్ జర్నలిస్టులైన సమాచార





కమీషనర్లు క్లబ్ సభ్యులతో ముచ్చటించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, గొకారపు శ్యాం, యంసాని శ్రీనివాస్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఎండీ నయీంపాషా, బలవారి విజయ్ రాజ్, యూనియన్ల నేతలు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వల్లాల వెంకటరమణ, గడ్డం కేశవమూర్తి, పెండెం వేణుమాధవ్, ఎం అరుణ్, బూరం ప్రశాంత్, నల్లాల బుచ్చిరెడ్డి, విద్యాసాగర్ పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నిర్మాణాలు ఇంకా వేగవంతం కావాలి



## ఎప్పటికప్పుడు దశల వారీగా నగదు జమ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

రఘునాథపల్లి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం రఘునాథ్ పల్లి మండలం మేకలగట్టు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూడా ఉచితంగా ప్రభుత్వమే ఇస్తుందని, మేస్త్రీలు కూడా నిర్ణయించిన ధర ప్రకారం ఇల్లు కట్టాలని, ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు మేస్త్రీ లకు ఎక్కువ ధర డబ్బులు ఇవ్వకూడదని తెలిపారు. ఇళ్ల నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. ఇసుక, మొరం తదితర సామాగ్రి విషయం లో ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మేకల గట్టు నుండి జీబి తండా కి వెళ్లే రోడ్ వద్ద నిర్మించిన బ్రిడ్జి మీద విద్యుత్, వివిధ మరమ్మత్తు



లను త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికులకు వినియోగం లోకి తీసుకురావాలని ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు కార్యక్రమం లో మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను

# మరింత వేగవంతం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 29, మేజర్ న్యూస్: భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూభారతి దరఖాస్తుల పరిశీలన, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. మండలాల్లో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులను పరిష్కరించారు, ఇంకా ఎన్ని దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉంది, ఎన్ని దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయి, రిజెక్ట్ అయిన దరఖాస్తులలో ఏ కారణాలతో రిజెక్ట్ అయ్యాయి, వచ్చిన దరఖాస్తులలో వివాదాస్పద భూములు ఉన్నాయా, వారసత్వ భూముల విషయంలో సక్సెషన్ దరఖాస్తులను పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారనే వివరాలు, సాదాబైనామా దరఖాస్తుల గురించి కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరిష్కారానికి ఆమోద యోగ్యం కాని దరఖాస్తులను ఏయే కారణాలతో తిరస్కరించడానికి ఉన్న కారణాలను తెలియజేస్తూ వివరాల నివేదికను తహసీల్దార్లు అందజేయాలన్నారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యల్లో భాగంగా తీసుకుంటున్న చర్యల్లో తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. అందుబాటులో లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని, వారితో సర్వే ప్రక్రియ ను పూర్తి చేసి భూ సమస్యల ను పరిష్కారం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య: ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని తెలంగాణ మైనారిటీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలతో పాటు నయీమ్ నగర్ లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ కళాశాల వసతిగృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హంటర్ రోడ్డు లోని తెలంగాణ మైనారిటీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్, కిచెన్ లను సందర్శించి అక్కడి నిత్యావసరాలను పరిశీలించారు. వంట చేస్తుండగా పరిశీలించి ఏం వండుతున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, డార్మెటరీలలో సౌకర్యాలను పరిశీలించారు. లైబ్రరీలో పుస్తకాలు ఉన్నాయా అని కలెక్టర్ ఉపాధ్యాయినులను అడిగి తెలుసు కున్నారు. బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించే ఆర్ బి ఎస్ కే బృందం ఎప్పుడెప్పుడు వస్తుంటారని అడిగి తెలుసుకున్నారు. గత నెలలో నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు, ఎస్ ఏ టెస్ట్ లో మార్క్స్ లిస్టును





కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పదో తరగతి గదిని సందర్శించి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఫుడ్ ఎలా ఉంటుందని, హాస్టల్లో వసతులు, ఎడ్యుకేషన్ ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో వచ్చిన రిజల్ట్స్ గురించి ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థినుల ఉద్దేశించి మీ లక్ష్యాలేంటి అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయినులతో కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినుల విద్య, ఆరోగ్యపరంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ నీరజారెడ్డి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. అదేవిధంగా హనుమకొండ నయీమ్ నగర్ లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టోర్ రూమ్ కిచెన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, నిబంధనల మేరకు వసతులు ఉండాలన్నారు. పరిశుభ్రతను పాటించాలని సూచించారు. మెనూ ప్రకారం భోజన వసతులు కల్పించకుంటే, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్. లక్ష్మణ్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఉదయశ్రీ పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలు వెలికి తీసేలా బోధన చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



ఖిలా వరంగల్, ఆగస్టు 29 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భవిష్యత్తులో అవసరమైన సాంకేతిక పరమైన జ్ఞానం, నైపుణ్యాలను సాధించేలా, నూతన ఆవిష్కరణలు వెలికి తీసేలా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం ఖిలా వరంగల్ మండలంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో బుక్ అండ్ డిజిటల్ లెర్నింగ్ ఫర్ అటల్ పీఎం శ్రీ పాఠశాలలకు చెందిన భౌతిక గణిత శాస్త్ర సబ్జెక్టుల ఉపాధ్యాయులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులు 21 శతాబ్దానికి తగిన నైపుణ్యాలు జ్ఞానం పొంది భవిష్యత్తు విద్యకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. విద్యాశాఖ, ఫైజామ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులను సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని తెలిపారు. సమావేశంలో జిల్లా అకాడమీకు మానిటరింగ్ అధికారి సృజన్ తేజ, కోర్స్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, రిసోర్స్ పర్సన్స్ ప్రభ, సురేష్ గణేష్ సుధాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎకరాకు యాభై వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి

తూముల వాగు,జంపన్న వాగు కు కరకట్ట నిర్మాణం చేపట్టాలి

పంట పొలాల నుంచి ఇసుకను తొలగించాలి

బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి

మాజీ జెడ్పీ చైర్మన్ బాడే నాగజ్యోతి



తాడ్వాయి ఆగస్టు 29మేజర్ న్యూస్ సూర్య : భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని ఊరట్టం,కన్నెపల్లి, నార్లపూర్, గ్రామాలలోని నష్టపోయిన రైతులతో కలిసి ఆమె పంట పొలాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడారం ఊరట్టం,కన్నెపల్లి, నార్లాపూర్, గ్రామాలలో వందలాది ఎకరాల పంట నష్టం జరిగిందని అలాగే దాదాపు వందల ఎకరాల వ్యవసాయ భూములలో ఇసుక మేటలు ఉన్నాయని రెవెన్యూ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని భారీ వర్షంతో పంట పొలాలలో ఇసుకమేటలు ద్వారా రైతులు నష్టపోతున్నారని వాటిని ప్రభుత్వమే తొలగించాలని ఆమె కోరారు .తూముల వాగుకు,జంపన్న వాగుకు ఇరువైపులా చిలుకల గుట్ట వరకు కరకట్ట నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మాజీ జెడ్పిటిసి గ్రామ రామసహాయం శ్రీనివాసరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్,మాజీ సర్పంచులు చిడం బాబురావు, గొంది శ్రీధర్,సిద్ధబోయిన చిన్నక్క, శివరాజ్,ఎటునాగారం మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జాడి బాబురావు, మాజీ ఎంపిటిసి సోలం వెంకన్న,గజ్జల్ల రాంబాబు, చిర్ర సంజీవరెడ్డి, నల్లముక్క లక్ష్మీ సమ్మయ్య,గొంది లోకమూర్తి, గోపాల్ పురం సతీష్,సంకె ప్రణయ్,కోరం సమ్మక్క,మాదరి కేశవరావు,రాజిరెడ్డి, బెండల నరసయ్య ,కేశవరావు నీలం రాములు,సాగర్, రోహిత్,కిషోర్, ఇరుప చంద్రశేఖర్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల చేతిలోనే విద్యార్థుల భవిష్యత్తు




### పాఠశాలలో చైల్ సేఫ్టీ క్లబ్ లు ఏర్పాటు చేయాలి

### గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

వరంగల్ ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య): బాలల అక్రమ రవాణాని అరికట్టేందుకు ఐక్యంగా పోరాడాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.శుక్రవారం ఖిలావరంగల్ మండలం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చైల్ సేఫ్టీ,హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బాలుడు సురక్షితమైన వాతావరణం లోనే చదివే హక్కు కలిగివుంటాడని, శారీరక,మానసిక,భావోద్వేగ సామాజిక రీతిలో పిల్లలను రక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులేదేనన్నారు.ప్రతి విద్యార్థి 1098 చైల్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ గుర్తుంచుకోవాలని అన్నారు. అపరిచితుల వ్యక్తుల నుంచి ఎలాంటి ఆహార పదార్థాలు వస్తువులు తీసుకోకుండా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా, బాల్యవివాహాలు,వెట్టి చాకిరి,లైంగిక దాడులు, శారీరక,మానసిక వేధింపుల నుండి పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పిల్లలను బలవంతంగా పనిలో చేర్పించడం ,మోసం చేయడం, భిక్షాటన చేపించడం కనిపిస్తే హెల్ప్ లైన్ నెంబర్ లేదా పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు.బాలల అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ప్రతి పాఠశాలలో చైల్ సేఫ్టీ క్లబ్ లు ఏర్పాటు చేయాలని,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మోడలింగ్ ఆఫీసర్ సుజన్ తేజ,కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, రిసోర్స్ పర్సన్లు ఉజ్వల,సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆది కర్మ యోగి అభియాన్ పథకం ద్వారా అర్హులైన

# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 29, మేజర్ న్యూస్ (సూర్య): ఆది కర్మ యోగి అభియాన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలనిఅదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, సంబంధిత విభాగాల అధికారులతో కలసి ఆయన ఆది కర్మయోగి అభియాన్ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (18) మండలాలు (92) గ్రామపంచాయతీ పరిధిలో గిరిజన అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకంలో భాగంగా ఆధార్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, పీఎం జనరల్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి , యోజన రేషన్ కార్డు, సికిల్ సెల్ టెస్టులు రాయడం, చేయడం, వందరోజుల పని దినాలు, ముద్ర యోజన కింద లోన్స్, ఫారెస్ట్





రైట్ యాక్ట్, పైన విడుదలవారీగా అవగాహన కల్పించడం జరిగిందని, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్, ఎడ్యుకేషన్, ఉపాధి అవకాశాలు, ట్రైబల్, ఫారెస్ట్, డి ఆర్ డి ఏ, హెల్త్, మిషన్ భగీరథ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ద్వారా ప్లానింగ్, ఇంప్లిమెంటేషన్, మానిటరింగ్, చేస్తూ అన్ని విభాగాలు సమన్వయంతో మద్దతు ఇస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు, ప్రభుత్వాలు తెలిపిన ప్రకారం రాష్ట్రస్థాయి నుండి జిల్లా, బ్లాక్, గ్రామ స్థాయి వరకు పక్కాగా పథకం అమలు ప్రభుత్వ పథకాలను గిరిజన ప్రజల అభ్యున్నతికై అభివృద్ధికి ఏడు విభాగాలతో మాస్టర్ ట్రేనర్స్, బ్లాక్ ట్రేనర్స్, విలేజ్ మాస్టర్ ట్రైనర్స్ లతో ( 92 ) హ్యాబిటేషన్లలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేశీ రామ్ నాయక్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిస్టిక్ సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# వందల సంవత్సరాలు నిలిచేలా గిరిజన దేవస్థానం అభివృద్ధికి సహకరించాలి



**మేడారం మహా జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి**

**అన్ని పనులు నాణ్యతతో శాశ్వతంగా నిలిచే విధంగా ఉండాలి**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

తాడ్వాయి ఆగస్టు 29మేజర్ న్యూస్ సూర్య : వచ్చే ఏడాది జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరగనున్న మేడారం మహా జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని,ప్రతి పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం సాయంత్రం రానున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారంలోని ఐ టి డి ఏ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్,ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి పూజారులు,వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ రీ డెవలప్ మెంట్ ప్లాన్ ను ఆర్కియాలజిస్ట్,వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న పనులు ఏ ఏ దశలో ఉన్నయో వివరాలను మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మేడారం శాశ్వత అభివృద్ధి పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఫలితంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.జాతర లోపు మొదటి విడత పనులను పూర్తి చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణం విస్తీరణ, గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దెల స్థలం మార్పులు క్యూ లైన్ ల విస్తరణ నూతన మీడియా పాయింట్ భవనం ముఖ్యమంత్రి అతిధి భవనం,పూజారుల వసతి భవనం తదితర నిర్మాణాల కు త్వరిత గతిన టెండర్లు పూర్తి చేయాలన్నారు.భక్తులకు సులువైన దర్శనం కలిగే విధంగా గద్దెలను వరుస క్రమంలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వందల సంవత్సరాల నిలిచేలా గిరిజన దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మేడారం మహా జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలనీ, అన్ని పనులు నాణ్యతతో శాశ్వతంగా నిలిచే విధంగా ఉండాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలనీ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు,ఈ ఓ వీరస్వామి, జిల్లా అధ్యక్షుడు అశోక్,ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్,ఇంజనీరింగ్ శాఖల అధికారులు,సంబంధిత అధికారులు,డిపిఓ దేవరాజ్, మండల అధ్యక్షుడు దేవేందర్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్, సంపత్, మాజీ సర్పంచ్ సునీల్,తదితరులు పాల్గొన్నారు.





# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు వరంగల్ ఓ సిటీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే ఉపయోగకరమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని, దేహ దృఢత్వాన్ని కలుగజేస్తాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి మాట్లాడుతూ హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆర్మీలో సేవ చేసిన అనంతరం అయన ప్రత్యేక శ్రద్ధతో హాకీలో గోల్ మెడల్ సాధించారని గుర్తు చేశారు. శ్రద్ధ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన కోచ్ ల సహకారంతో భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు, విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా యువజన క్రీడా అధికారి సత్యవాణి, తహసీల్దార్ ఇక్బాల్, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైలాష్ యాదవ్, ఖో ఖో కోచ్ అనిల్, ఖో ఖో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రమణ, హాకీ అసోసియేషన్ కార్యదర్శి అన్వర్, కోచ్ లు సుమన్, లింగమూర్తి, కుమార్, మహేష్, రవి, సిబ్బంది మౌనిక, రాజేందర్ తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు.










# బృందావనంలో గణపయ్య...

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 29,మేజర్ న్యూస్(సూర్య): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలో వడ్లకొండ రవిశంకర్ తన ఇంట్లో గణనాధున్ని ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు.రకరకాల పూల మొక్కలను ఏర్పాటు చేసి అందులో కృష్ణుని,శివపార్వతుల, దత్తాత్రేయుడు ,భైరవుడు, శివలింగం,వాటర్ ఫౌంటెన్,లైటింగ్ ఏర్పాటు చేసి గదిని బృందా వనంలా తయారు చేశారు.తానే స్వయంగా ఉదయం సాయంత్రం గణపతికి పూజలు అర్చనలు చేస్తు సాయంత్రం భక్తులతో కలిసి భజనలు చేస్తున్నారు. ఇది గమనించిన పలు వీధుల ,గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకున్ని దర్శించుకుని శంకర్ ను అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మన దేశ హిందు ధర్మాన్ని కాపాడుటకు సనాతన ధర్మం గొప్పతనం గురించి పిల్లలకు,యువతకు తెలియపరచడానికి గత ఐదు సంవత్సరాల నుంచి గణనాధున్ని ఏర్పాటు చేసి పూజలు చేయడం జరుగుతుందని తెలిపారు .ప్రతి ఏటా 35000 వేలు తన సొంత డబ్బులు ఖర్చు చేస్తున్నానని తెలిపారు. విగ్రహాన్ని సోలాపూర్ నుంచి తీసుకురావడం జరుగుతుందన్నారు.



# గ్రామపంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితా ప్రదర్శన

**ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 30నాటికి తెలియజేయాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**గ్రామపంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించామని, ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీలో ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల గురించి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో 210 గ్రామపంచాయతీలు ఉన్నాయని, గ్రామపంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను గురువారం ప్రదర్శించామని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటి వివరాలతో కూడిన సమాచారాన్ని అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాపై గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీలో ప్రతినిధులకు సూచించారు. మండల స్థాయిలో ఈనెల 30వ తేదీన మండల స్థాయిలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాల స్వీకరణ పూర్తి చేసి తుది ఓటర్ల జాబితాను వచ్చే నెల రెండవ తేదీన ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఓటర్లు 3,70,867 ఉన్నారని, 1986 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీలతోపాటు మున్సిపల్ పరిధిలో ఓటు ఉన్నవారిని గుర్తించి ఒకే చోట ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని తొలగించాలని కోరుతూ ఆ జాబితాను బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి, కార్పొరేటర్ డాక్టర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, తదితరులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాస్ రావు, ఇండ్ల నాగేశ్వరరావు, నిశాంత్, ప్రభాకర్ రెడ్డి, రజినీకాంత్, ఎండి. నేహాల్, శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, కొట్టె ఏసోబు, మణి, తదితరులు పాల్గొన్నారు.



# అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించామని, ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాల నిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబి తాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం కలెక్టర్ సమావేశమ య్యారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని 317 గ్రామ పంచాయతీల పరిధిలోని 2754 వార్డులలో 3,83,736 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న (గురువారం) విడుదల చేశామని చెప్పారు. జిల్లాలోని ప్రతీ గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోపు తెలియ జేయాలని, 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురిస్తామని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2754 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల చేశామని, వీటిపై అభ్యంతరాలను ఈనెల 30 లోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో అందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఐ ఎన్ సి నిహాల్, బిజెపి హరిశంకర్, నిశాంత్, బీఎస్పీ మనీ, సిపిఐ (ఎం) రంగయ్య, ఆల్ ఇండియా మజిలీస్ ఎం. ఏ. సుబాన్, టిడిపి లక్ష్మణ్, వైఎస్సార్ సిపి రజినీకాంత్ తదుతరులు పాల్గొన్నారు.



## ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 29 ,మేజర్ న్యూస్: ముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని దానిపై అఖిలపక్ష పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని, జిల్లాలోని వార్డులలో గ్రామపంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 29,30 తేదీలలో అందజేయాలని తెలిపారు. జిల్లాలో 12 మండలాలలోని 280 గ్రామపంచాయతీలలో 2534 వార్డులకు గాను 2534 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా ఓటర్లు 2,02,906 ఉండగా పురుషులు 1,98,466 ఇతరులు 8 మొత్తంగా 4,01,380 ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.సెప్టెంబర్ రెండవ తేదీన ఫైనల్ లిస్ట్ రూపొందించడం జరుగుతుందన్నారు. ఓటరు మార్పులు, చేర్పులు కూడా దరఖాస్తులు అందించ వచ్చునన్నారు. బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని, సిబ్బంది కూడా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. అఖిల పక్ష పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి బృంగి భాస్కర్, పి ప్రశాంత్ ,భారత రాష్ట్ర సమితి రావెల రవి, బి నవీన్ నాయక్ ,బిజెపి ఏ. విజయభాస్కర్ , సిపిఎం బి. వెంకట మల్లయ్య ,సిపిఐ సాప్పురి సోమయ్య , టిడిపి టీ .అజయ్ కుమార్, ఆర్టిఏ సభ్యులు అభి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తుది ఓటరు జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాల రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 ,మేజర్ న్యూస్: మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ లు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలను ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, అభ్యంతరాల పరిష్కారం అనంతరం వచ్చే నెల 2 న వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను వెల్లడిస్తామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.అనిల్ కుమార్, హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి ఓటర్లు, పోలింగ్ కేం ద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసా యిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, 31న డీ పీ వో ఆధ్వర్యంలో అభ్యంతరాల పరిష్కారం జరుగుతుందని, అనంతరం సెప్టెంబర్ 2 న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిపిఓ హరిప్రసాద్, డిఎల్పిఓలు గంగాభవాని, పుల్లారావు, బిజెపి కే శ్యామ్ సుందర్ శర్మ,, నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, కాంగ్రెస్ సురేష్ నాయుడు, బిఆర్ఎస్ మారినేని వెంకన్న, నగర అధ్యక్షుడు సాగర్, టిడిపి కే రామచంద్రరావు, సిపిఐ బి.విజయ సారధి, బి.ఎస్.పి శివరాజ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించే స్థాయిలో క్రీడల్లో రాణించాలి





గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ యం.డి బాబా షీల్ లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యం.డి బాబా, వైస్ ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**- ధ్యాన్ చంద్ క్రీడాస్ఫూర్తి దేశానికే గర్వకారణం**

**- ఒలంపిక్స్ కు తెలంగాణ ప్రాతినిధ్యమివ్వాలని కోరుకుందాం**

**- ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు**

వర్ధన్నపేట ఆగస్టు 29 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి అన్నారు. ఐనవోలు మండలం ఖమ్మం హైవే పై గల ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం 2036 ఒలింపిక్స్ కి ప్రాతినిధ్యం వహించాలని ప్రతి ఒక్కరు కోరుకోవాలని తెలిపారు. ఏకశిలా పాఠశాల నుంచి విద్యార్థులు ఒలంపిక్స్ లో పాల్గొనేలా తీర్చిదిద్దుతూ ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని

# ప్రజల ఆస్తులను ద్వసం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి



### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

గణపురం రూరల్ ఆగస్టు 29 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో గత 20 ఏండ్లు గా నిర్వహిస్తున్న వారాంతపు సంత ప్రాంతంలో 'మా ఊరి సంత' పేరుతో నిర్మించిన కూరగాయల రేకుల షెడ్లు, మూత్రశాలలను గురువారం జేసీబీ సాయంతో కూల్చివేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన సంత ఆవరణలో కూల్చివేసిన నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ అంగడి నిర్వహించుకునే ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు, అలాగే వారాంతపు సంతలో కూరగాయలు అమ్ముకునే వారికి సౌకర్యవంతంగా ఉండేలా షెడ్లు గత ప్రభుత్వ హయాంలో నిర్మిస్తే, ఈ ప్రభుత్వంలో ప్రజలకు సంబంధించిన ఆస్తిని ఎటువంటి ముందస్తు నోటీసులు,పర్మిషన్ లేకుండా కూల్చివేతలు చేపట్టడం సరైన పద్ధతి కాదని,ప్రజల ఆస్తిని కూల్చివేసిన వారి పై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ



చైర్మన్ పోలుసాని లక్ష్మి నరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, ఐలోని రామచంద్ర రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి,గంజి జెన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, మామిండ్ల సాంబయ్య,రాజిరెడ్డి,మల్లారెడ్డి, గాజర్ల చింటు గౌడ్,కొమురయ్య ,శ్రీనివాస్, యాకయ్య,రఘు,తదితరులు ఉన్నారు.



# సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులకు నష్టం

**నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి**

**బిఆర్ఎస్ నాయకుల డిమాండ్**

**మోసర్లకుంట గండిని పరిశీలించిన నాయకులు**

గణపురం రూరల్ ఆగస్టు 29 మేజర్ న్యూస్ సూర్య: సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఓసి త్రీ ద్వారా ముసర్లకుంటకు భారీగా వరద నీరు చేరి గండి పడిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని నగరం పల్లి మొసర్లకుంటకు గండిపడి పంట పొలాలు వరదలకు దెబ్బతిన్న ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంట కింద 20 ఎకరాల భూమి నీట మునిగి ఇసుక మేటలు వేశాయని దీంతో తీవ్రంగా నష్టపోయారని సింగరేణి సంస్థ కూడా బాధ్యత వహించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఈడ బోయిన సంతోష్, సీనియర్ నాయకులు ఈడబోయిన గట్టయ్య, జాలి గపు రవి, కోదాడ ధనంజయ, దెబ్బేట,, రమేష్, రైతులు శ్రీనివాస్ ఎల్లయ్య, రమేష్ ,పౌనూర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

వెంకటాపురంనూగూరు ఆగస్టు 29 సూర్యా మేజర్ న్యూస్ : వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని రైతులు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల వ్యవసాయ అధికారి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025 – 26 సంవత్సరానికి గాను ఎస్సీ ,ఎస్టీ, మహిళ ,చిన్న సన్నకారు( 5 ఎకరాల లోపు భూమి ఉన్న )రైతులకు 50 శాతం సబ్సిడీ పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాటరీ పంపులు, పవర్ ఆపరేటర్ స్ప్రేయర్, రోటవేటర్స్, కల్టివేటర్, బ్రష్ కట్టర్, అందుబాటులో ఉన్నట్టు వెల్లడించారు .దరఖాస్తు చేసుకోవడానికి అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ,ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్‌తో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత సంబంధిత పరికరం సరఫరా చేసే కంపెనీ పేరున డీడీ తీయాల్సి ఉంటుందని తెలిపారు కావున వెంకటాపురం మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో నవీన్ ఒక ప్రకటనలో కోరడం జరిగింది.

### ప్రతి ఉద్యోగి కి పదవి విరమణ తప్పనిసరి

### ప్రధానోపాధ్యాయురాలు రేవతి



తాడ్వాయి ఆగస్టు 29మేజర్ న్యూస్ సూర్య : జీవితంలో ప్రతి ఉద్యోగి పదవీ విరమణ చేయాల్సిందేనని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు రేవతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వజ్జ లక్ష్మి వార్డెన్ పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలు అధిరోహించారని ఉద్యోగరీత్యా పదవీ విరమణ ఎవరైనా చేయాల్సిందేనని, అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ డిడి పోచం, ఏ టిడిడి క్షేత్రయ్య,రిటైర్డ్ ఎంఈఓ,రేగ కేశవరావు, ప్రభుత్వ గిరిజన కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి, ఉపాధ్యాయులు పాయం గోపాల్,వివిధ మండలాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతరతో.. అభివృద్ధిలో పరుగు



## మంత్రి సీతక్క వెల్లడి
## మండలంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన

గోవిందరావుపేట, ఆగస్టు 29 (మేజర్ న్యూస్ సూర్య) : పనుల జాతరతో అభివృద్ధిలో గ్రామాలు పరుగులు తీస్తాయని, తమ ప్రభుత్వ ప్రజా పాలనలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం గోవిందరావు పేట మండలం చల్వాయి గ్రామంలో 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. దుంపల్లి గూడెం గ్రామంలో అంచనా విలువ 10 లక్షలతో అంతర్గత సిసి రోడ్డు శంకుస్థాపన, పస్రా గ్రామంలో 55 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, కాలువలను, పస్రా గ్రామంలో ఓల్ బోర్డ్రాయ్ నుండి ముత్యాలమ్మ ఆలయం వరకు 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చంద్రలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు పంచాయతీరాజ్ శాఖ ఈఈ అజయ్ కుమార్, డిఈ ధర్మేంద్ర, ఏఈలు పలు శాఖల ధికారులు పాల్గొన్నారు.

# క్రీడాల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

## జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య



కాటారం, ఆగస్టు 29, మేజర్ సూర్య న్యూస్ : కాటారం మండల కేంద్రంలోనీ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ చైర్మన్ పంతకాని సమ్మయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ పిల్లలు చిన్న వయసులోనే ఎదో ఒక క్రీడా జాతీయ స్థాయి లేక అంతర్జాతీయ స్థాయిలో లక్ష్యం పెట్టుకోని దానికి తగ్గట్టుగా కష్టపడి లక్ష్యం చేరుకుంటే మీకు మీ తల్లితండ్రులకు రాష్టానికి దేశానికి పేరు ప్రతిష్టలు వస్తాయి అని అన్నారు, అలాగే క్రీడాలతో ఆరోగ్యం శరీరక దృఢత్వం మెరుగు పడుతాయి అన్నారు. శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారుల సమక్షంలో కేక్ కట్ చేసి,విద్యార్థులకు డాక్టర్ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అరటి పండ్లు పంపిణి చేసారు, రాష్ట్ర స్థాయిలో క్రీడాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆదర్శ విద్య సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, డాక్టర్ బండి శ్రీనివాస్, డోంగిరి చంద్రయ్య, ఆత్మకూరి కుమార్ యాదవ్,మరుపాక రాజేంద్ర ప్రసాద్,పంతకాని మల్లికార్జున్, మద్ది సంపత్, నాగరాజు, కోచ్ లక్ష్మణ్,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# కృత్రిమ మేధ, డిజిటల్ లిటరసీ పై అవగాహన కార్యక్రమం

గణపురం రూరల్ ఆగస్టు 29 మేజర్ న్యూస్ సూర్య:కృత్రిమ మేధ, డిజిటల్ లిటరసీ పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో నిర్వహించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితము, భౌతిక రసాయన శాస్త్రంలో కృత్రిమ మేధా డిజిటల్ లిటరసీ ప్రవేశ పెట్టడం కోసం జిల్లా స్థాయిలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆదర్శ పాఠశాల గణపురంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే.లక్ష్మణ్ ప్రారంభించారు దీంతో విద్యార్థుల్లో కృతమ మేధ సాంకేతిక నైపుణ్యం డిజిటల్ లిటరసీ పై అవగాహన కల్పించిన శాస్త్ర సాంకేతిక వైపు తీసుకెళ్లి విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలు అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశంగా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ .తిరుపతి జిల్లా రిసోర్స్ పర్సన్స్ సూర్యనారాయణ, ప్రవీణ్ కే.అశోక్ జి.తిరుపతి ప్రతి పాఠశాల నుండి గణిత భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కోడిశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

తాడ్వాయి ఆగస్టు 29 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కోడిశాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో జాతీయ క్రీడ,తెలుగు బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోలేం దేవదాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యయనం లికించిన హాకీ మాంత్రికుడు మేజర్ ద్యాన్ ఛంద్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ రోజును జాతీయా క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు మంచి ప్రాదాన్యత ఇస్తుందని ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు.స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం.ఆదినారాయణ మాట్లాడుతూ మేజర్ ద్యాన్ చంద్ అసలు పేరు ద్యాన్ సింగ్ అని తాను చంద్రుని వెలుతురులో హాకీ ప్రాక్టీస్ చేసేవారని అందుకే తనని ద్యాన్ చంద్ గా పిలువడం మొదలుపెట్టారు. భారత ప్రభుత్వం 1956 లో భారత దేశపు మూడవ అత్యున్నత పురస్కారం పద్మ భూషణ్ ఇచ్చి గౌరవించ్చిందని తెలిపారు. విద్యార్థులు మంచి క్రమంలో శిక్షణ అలవర్చుకొని మంచి నడవడికతో మెలగాలని సూచించారు.గిడిగు రామమూర్తి యొక్క గొప్ప తనాన్ని గూర్చి తెలుగు ఉపాధ్యాయులు అజ్మీరా రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పి డి యలం ఆదినారాయణను తెలుగు ఉపాధ్యాయలని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో జగపతి రావు, వాగవత్ దేవులా, రాళ్లపల్లి. వెంకటేశ్వర్లు,మొగిలిపల్లి. లక్ష్మయ్య,అల్లెం అశోక్,సొలం సాంబయ్య,జీగట భాస్కర్,విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు29,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి.యస్.వెంకన్న,తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఏసీపీ భీమ్ శర్మ,సీఐ వేణు మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణతో కలిసిస్టేషన్ ఘనపూర్ మిన్సిపాలిటీ పరీదిలోని పుట్టలమ్మ కుంటలో జరుగబోవు వినాయక నిమజ్జన ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. ఏర్పాట్లను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల ఏఈ యాసర్,ఆర్ ఐ శ్రీకాంత్,ఎస్సై వినయ్ కుమార్,పిట్ట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 29,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోనితెలంగాణ ఆదర్శ పాఠశాలలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక ధారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, పెద్దలు అందరూ కూడా క్రీడల్లో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పోటీతత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి ఎంతో మేలు చేస్తాయి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### జిల్లా కేంద్రంలో ఘనంగా క్రీడల దినోత్సవం




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 29 మేజర్ న్యూస్: క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి గర్వకారణమైన హాకీ ఆటగాడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవంగా



జరుపుకుంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాల్లో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని అన్నారు.యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు.జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం నిర్మాణానికిరూ. 6 కనిధులు మంజూరు అయ్యాయని తెలిపారు.మండల కేంద్రాల్లో కూడా క్రీడా మైదానాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. క్రీడాకారులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు తద్వారా మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు, క్రీడాభిమానులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసులు శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్, విద్యాశాఖ అధికారి రాజేందర్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎల్ జైపాల్, క్రీడాకారులు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



చిట్యాల, ఆగస్టు 29 మేజర్ న్యూస్: అంతర్జాతీయ హాకీ క్రీడాకా రుడు ప్రేమ్ చంద్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని క్రీడా దినోత్సవంగా జరుపు కుంటామని ఆయన సేవలను స్మరించుకున్నారు. హాకీ క్రీడల్లో కీలక భూమిక పోషించి భారతదేశానికి పేరు ప్రతిష్టలు తీసు కొచ్చాడు అని అన్నారు. అనంతరం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు క్రీడా




పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, నీలిమారెడ్డి, మోరిశెట్టి సుజాత, రామ నారాయణ, సరళాదేవి, గడ్డం శంకర్, శ్రీనివాస్, ఉస్మాన్ వలి, కల్పన, విజయలక్ష్మి, మౌనిక, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బిఆర్ఎస్ సత్తా చాటాలి



## మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

రాయపర్తి,ఆగస్టు 29(మేజర్ న్యూస్ సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్తలు కృషి చేయాలని మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.శుక్రవారం మండలంలోని ఊకల్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలోపేతం కోసం చేపట్టబోయే కార్యక్రమాల గురించి కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.అబ్బధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలు గోస పడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఒడిస్తారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపాకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందనీ,పార్టీ నాయకులు ఓటర్ లిస్ట్ పట్టుకొని గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి ఓటు హక్కు ఉందొ లేదో అవగాహన కల్పించాలని కోరారు.బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కునే బాధ్యత నాదని



అన్నారు.అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేందర్ రెడ్డి, దామారాశెట్టి యాకయ్య, బండపల్లి యాకయ్య, డికొండ నరహరి, అడ్లూరి సత్యనారాయణ, భూక్య వెంకన్న, భూక్య రాజు, భూక్య రమేష్ బీఆర్ఎస్ పార్టీ లో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,పాక్స్ ఛైర్మెన్ కుందూరు రామచంద్రా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎండి అష్రఫ్ తాళ్లపల్లి సంతోష్ గౌడ్ ఎండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 29,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక ధారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, పెద్దలు అందరూ కూడా క్రీడల్లో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని, పోటీతత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు

## పూడ్చిన బిజెపి నాయకులు



గణపురం రూరల్ ఆగస్టు 29 మేజర్ న్యూస్:బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం నగరంపల్లి, అప్పయ్య పల్లి గ్రామాల మధ్య గుంతలు పడిన రోడ్డును పూడ్చారు బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కు ఒసి-3బాధిత గ్రామాలు నగరంపల్లి గ్రామం లోని ముసర్ల కుంట గండి పడి నగరంపల్లి అప్పయ్యపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బంది కలిగి సీతారాంపూర్, బంగ్లాపల్లి, అప్పయ్య పల్లి నుండి మండల కేంద్రం లోని పాఠశాలల కు వెళ్లే విద్యార్థులు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని బీజేపీ కార్యకర్తలు స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో భాగంగా రోడ్డు పై ఏర్పడ్డ గుంతలను పుడ్చారు అనంతరం నవీన్ రావు మాట్లాడుతు సింగరేణి యాజమాన్యం యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తు చర్యలు చేపట్టి ఆయా గ్రామాల మధ్య రాకపోకలు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు భూక్యా హరిలాల్, ఇనుగాలా మొగిలి నాయకులుమామిడిపల్లి మల్లన్న, మైదాం శంకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

గణపురం రూరల్ ఆగస్టు 29 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో శుక్రవారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వివిధ క్రీడాంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు ప్రజల రోజువారి జీవితంలో ఆటలను భాగం చేయాలనే ఉద్దేశంతో హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి ఆగస్టు 29 వ తేదీనీ పురస్కరించుకొని, 2012 వ సంవత్సరం నుండి జాతీయ క్రీడా దినోత్సవం గా భారత ప్రభుత్వం




జరుపుతుంది.ఇందులో భాగంగా పాఠశాల యాజమాన్యం క్రీడాజ్యోతిని వెలిగించి, పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా వాటితో పాటు కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్ , టెన్నికాయిట్ ,బ్యాడ్మింటన్ వంటి పలు క్రీడలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ క్రికెట్ కు అంతగా వైభవం లేని రోజుల్లో హాకీ క్రీడ ద్వారా భారతదేశం పేరు, ప్రతిష్ఠలు అంతర్జాతీయంగా చాటి చెప్పారని ,ఒలంపిక్స్ లో మన దేశానికి మూడు బంగారు పథకాలు అందించిన గొప్ప క్రీడాకారుడని, అదేవిధంగా భారత ప్రభుత్వం 2025 హర్ గరీ, హర్ మైదాన్, ఖేలిన్ సారా హిందుస్థాన్ అనే థీమ్ తో క్విట్ ఇండియా మిషన్ ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసి నేషనల్ స్పోరట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సమన్వయంతో చేపట్టిన ఈ చౌరవ 2036వ ఒలంపిక్ క్రీడలను నిర్వహించాలనే భారతదేశ ఆశయానికి మద్దతుగా పిల్లల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడమే ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు.ఎంతోమంది క్రీడా నైపుణ్యం గల విద్యార్థులను రాష్ట్రస్థాయిలో పంపించడం వల్ల తల్లిదండ్రుల ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చడంలో మా పాఠశాల కీలక భూమిక పోషిస్తుందని అందుకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కన్నం రమేష్ అహర్నిశలు



అంకితభావంతో పనిచేయడం వల్ల ఇది సాధ్యమవుతుందని అభినందిస్తూ అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

- మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు
- క్రీడలు,క్రీడాకారులకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి
- ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం
- వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.25 వేల విలువైన క్రీడా సామాగ్రి పంపిణీ
- జాతీయ స్థాయి క్రీడాకారులకు సన్మానం




**కేసముద్రం,ఆగస్టు 29:** జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని కేసముద్రం స్టేషన్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నుండి ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వరకు కేసముద్రం మండల సీనియర్ హాకీ, బాస్కెట్ బాల్ క్రీడాకారులు,హైస్కూల్ విద్యార్థులు,పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి శుక్రవారం వన్ కె రన్ ను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కొమ్ము రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాద్ డీఎస్పీ తిరుపతిరావు, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాజరై జెండా ఊపి రన్ ప్రారంభించారు.అనంతరం వారు సైతం క్రీడాకారులతో ఉత్సాహంగా రన్ లో ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వరకు పరిగెత్తారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథి మహబూబాద్ డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ..భారత ప్రభుత్వం ఆగస్టు 29 2012 నుండి ఈ క్రీడా దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తున్నారని, క్రీడాకారులు ధ్యాన్ చంద్ ను స్ఫూర్తిగా తీసుకొని దేశానికి మంచి పేరు తేవాలన్నారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు పెద్దపీట వేస్తున్నదని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, క్రీడా పాఠశాలల ఏర్పాటు, అత్యున్నత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నగదు పురస్కారాలతో సత్కరిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి పట్టుదలతో ఆడి ఉన్నత శిఖరాలు చేరుకొని మన గ్రామానికి,రాష్ట్రానికి, దేశానికి పేరు తేవాలని ఆకాంక్షించారు.అనంతరం వేం ట్రస్టు ద్వారా జాతీయస్థాయిలో రాణించిన కేసముద్రం చెందిన 10 మంది క్రీడాకారులకు హాకీ, బాస్కెట్ బాల్ క్రీడాకారులకు సన్మానం చేశారు.దీంతో పాటు రూ.25 వేల విలువైన క్రీడా సామాగ్రి బాస్కెట్ బాల్, హాకీ స్టిక్స్, బ్యాడ్మింటన్ రాకెట్స్, వాలీబాల్స్, టెన్నికోల్ రింగ్స్ మొదలగునవి వేం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సీనియర్ జిల్లా నాయకులు బండారు వెంకన్న, బండారు దయాకర్, కదిర సురేందర్, కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెళ్ళి సతీష్, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి, కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బందేల రాజు,పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసయ్య, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, దామల్ల విజయ్ చందర్ తో పాటు మండల క్రీడాకారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కలిగించాలి

### - మరిపెడ పీహెచ్సీ వైద్యాధికారి డా. గుగులోతు రవి నాయక్



**మరిపెడ,ఆగస్టు 29,మేజర్ న్యూస్(సూర్య):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పని చేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విధంగా చూడాలని మరిపెడ పీహెచ్సీ వైద్యాధికారి డా.గుగులోతు రవినాయక్ అన్నారు. శుక్రవారం గుగులోతు రవి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించారు.సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కలిగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి,పీహెచ్ ఎన్ఓ మంగమ్మ, సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మి, పల్లె దవాఖాన సిబ్బంది సిరి,సాయిశ్రీ, ఝాన్సీ,తరణి,ఉపేంద్ర, సౌజన్య, సతీష్, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీవీఎం జిల్లా అధ్యక్షుడిగా శ్రీపాల్ రెడ్డి

### - నియామక పత్రం అందించిన ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్



**మరిపెడ,ఆగస్టు 29,మేజర్ న్యూస్(సూర్య):** కాంగ్రెస్ అనుబంధ సంస్థ గాంధీ ఐడియాలజీని,రాహుల్ గాంధీ ఆలోచనని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ విచార్ మంచ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వీసారపు శ్రీపాల్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు నియామక పత్రాన్ని శుక్రవారం సంస్థ జాతీయ అధ్యక్షులు జితేశ్వరి ఆనంద్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చిగురు శకుంతల పంపగా ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ ఆయనకు అందించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ మాజీ వార్డ్ సభ్యుడు తోట మురళి కాంగ్రెస్‌లో చేరిక




**కొడకండ్ల, ఆగస్టు29 సూర్య** కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యుడు తోట మురళి శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో తోట మురళి కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ప్రజలతో మమేకమై పనిచేసే నిజమైన ప్రజా పార్టీ. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. గ్రామీణ స్థాయిలో పార్టీ బలపడటానికి తోట మురళి లాంటి నాయకుల చేరిక ఎంతో తోడ్పడుతుంది అని పేర్కొన్నారు.

# మా అమ్మను మాకు అప్పగించాలి

### - అంగన్ వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలి
### - బాధిత మహిళ వెల్ది లలిత

**మరిపెడ,ఆగస్టు 29,మేజర్ న్యూస్(సూర్య):** అనారోగ్యంతో ఉన్న మా అమ్మలను అన్యాయంగా కొట్టుకుంటూ ఎత్తుకెళ్లారని,రౌడీలతో కలిసి మా ఇంటిపై దాడి చేసి అమ్మ ఆచూకీ లేకుండా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ వెల్ది లలిత కోరారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో గోడును వెల్లబోసుకున్నారు. బాధితురాలి కథనం ప్రకారం.. బ్రహ్మణ కొత్త పల్లికి చెందిన మా నాన్న మరణానంతరం మా అమ్మ తల్లు లక్ష్మినర్సమ్మను మా ఇంటికి తీసుకురావటం జరిగింది.ఈ క్రమంలో మా సోదరుడు తాళ్ల ప్రభాకర్ ఆయన వియ్యపురాలు అంగన్ వాడీ టీచర్ విజయ ఆమె భర్త శ్రీను వారి కుటుంబసభ్యులు కలిసి మా ఇంటిపై కర్రలతో దాడి చేసి గాయపర్చి లక్ష్మినర్సమ్మను ఎత్తుకెళ్లారని ఆరోపించారు. సదరు అంగన్ వాడీ టీచర్పై చర్యలు తీసుకుని అన్యాయంగా ఈడ్చుకెళ్లి మా తల్లి జాడ తెలియజేసి న్యాయం చేయాలని,ఈ మేరకు కలెక్టర్,జిల్లా ఎస్పీ, సీడీపీవో లకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.



## దాతృత్వం చాటుకుని అంతక్రియలు నిర్వహించిన హరిజనులు





**దేవరప్పుల ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన చిలుమోజు శివమాల (75) నా అనేవారు ఎవరూ లేక గత కొంత కాలంగా మండలంలోని సీతారాంపురం ప్రేమసదన్ అనాధ వృద్ధాశ్రమాలయంలో జీవనం కొనసాగిస్తుండేది అయితే ఇటీవల అనారోగ్యం క్షీణించి మరణించగా శుక్రవారం దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన హరిజన కాలనీ వాసులంతా ఏకమై ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించాలని సంకల్పించుకొని వారంతా ఉత్సాహంగా ముందుకు వచ్చి చితి పేర్చి, డప్పు చప్పులతో అంత్యక్రియలు నిర్వహించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. పలువురికి ఆదర్శంగా నిలిచిన వారి సేవ గుణాన్ని కొనియాడుతూ పలువురు గ్రామ పెద్దలు హరిజన కాలనీ వాసులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత యాదగిరి భాషిపాక అబ్బయ్య జోగు సోమనర్సయ్య భాషిపాక యాదగిరి చింత యాదనరసింహా చింత ఇస్తారి చింత యాకయ్య చింత ఎల్లయ్య జోగు ఐలుమల్లు జోగు రామచంద్రు జోగు యాదగిరి ఉప్పల ఐలయ్య భాషిపాక ఐలయ్య ఉప్పుల యాకయ్య జోగు సుదర్శన్ భాషిపాక ఎల్లేష్ జోగు మల్లేష్ చింత అశోక్ భాషిపాక ప్రసాద్ చింత సురేష్ జోగు కిరణ్ గ్రామ పెద్దలు కాసాని సత్యనారాయణ కారపోతుల యాదగిరి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం




**హసన్పర్తి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ (సూర్య):** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ పోటీల కార్యక్రమం నిర్వహించారు. కిట్స్ కాలేజీ డైరెక్టర్ రమేష్ రెడ్డి సూచన మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం కిట్స్ వాకర్స్ అధ్యక్షులు నాగమల్ల సుధీర్ ఆధ్వర్యంలో జరిగింది, ఈ పోటీలకు వాకర్స్ సభ్యులందరు ఎంతో ఉత్సహం తో ముందుకు వచ్చి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా డిస్ట్రిక్ట్ వాకర్స్ 303 క్యాబినెట్ సెక్రటరీ రాంచందర్, పీ ఆర్వో ఉపేందర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం సంయుక్త కార్యదర్శి బొక్క కుమార్, అశోక్,కోశాధికారి గూడూరు లక్ష్మీనారాయణ, ముఖ్య సలహా దారులు బోడ యుగంధర్, చకిలం చంద్రశేఖర్, దూబల భాస్కర్, మూరాల శంకర్ రావు, ఏ.మధుసూదన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మస్నా కుమార్, గణేష్, వేల్పుల తిరుపతి, వల్లాల శ్రీకాంత్, మేకల ప్రకాష్, వీసం తిరుపతి రెడ్డి, అనిల్ రెడ్డి, ఏరుకొండ రమేష్,టీచర్ సత్యనారాయణ, సత్తెన్న, వల్లాల సదానందంలు పాల్గొన్నారు. అనంతరం పోటిల్లో పాల్గొన్నవారు మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతి గెలిపొందిన వారికి సభ్యులందరు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగు భాష కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు గిడుగురామ్మూర్తి

- ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు
- ఘనంగా తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**నెల్లికుదురు ఆగస్టు29 మేజర్ న్యూస్(సూర్య)** చదివే భాష మాట్లాడే భాష ఒకటిగా ఉండాలని అవిశ్రాంతంగా కృషిచేసిన గొప్పమహనీయుడు గిడుగురామ్మూర్తి పంతులుఅనిప్రిన్సిపాల్ఉపేందర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, యావత్ భారతదేశం గర్వించదగ్గమేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు, వాణిశ్రీ వేరువేరుగా కలిసి వ్యాయామ ఉపాధ్యాయుడు కొమురయ్య, ప్రవీణ్ మాట్లాడుతూ 1910 సంవత్సరంలో వ్యవహారిక భాష ఉద్యమాన్ని జరిపిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవం గాజరుపుకుంటున్నామని,యావత్ యావత్ భారతదేశం గర్వించదగ్గ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. వివిధ క్రీడలు వాటి ఆవశ్యకత గురించి వివరించామని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైజ్ ప్రిన్సిపాల్ నూరిద్దీన్, జీవన్ కుమార్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లతో దృష్టి సారించాలి

- జిల్లా ఎస్పీసుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్
- సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్పి
- సేవాపథకాన్ని అందుకున్న ఏఎస్ఐ యాకయ్య



**నెల్లికుదురు ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య)** పోలీస్ స్టేషన్ ఆవరణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ గణపతి నిమజ్జనాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలనిజిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం వార్షిక తనిఖీలలో భాగంగా స్థానిక పోలీసుస్టేషన్లో ఎస్పీకీ ఎస్సైరమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ అధికారుల గౌరవవందనాన్ని స్వీకరించి,ఏఎస్ఐ గుంటుక యాకయ్యకు సేవా పథకాన్ని అందజేశారు. విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంలో ఎస్పీ స్వయంగా మొక్కను నాటి పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరప్రాంతాలను, సీజ్ చేసినవాహనాలను, రిసెప్షన్ రికార్డ్,రైటర్ రూమ్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీటీవీ ప్రారంభించారు. వినాయకచవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతల విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలకు సంబంధించినవి పిఓలురెండు, మూడురోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజలసమస్యలనుఅడిగి తెలుసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, కమిటీల సహకారంతో నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామాలలోప్రజలతోస్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలని, పోలీస్ స్టేషన్ వివిధ కేసులలో ఉన్న వాహనాల అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐలను ఆదేశించారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహిం చేసిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడిసాధ్యమైనంతత్వరగా వారిసమస్యలు పరిష్కరించాలని,జూదం, -పిడిఎస్ రైస్, అక్రమరవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. విజబుల్ పోలీసింగ్ పైదృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులునిర్వహించాలనిఅధికారులకు సిబ్బందికిసూచించారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ క్రిష్ణ కిషోర్ , డిసిఆర్బి సీఐ సత్యనారాయణ , సీఐ టీ గణేష్ , ఎస్ఐ సిహెచ్ రమేష్ బాబు,పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఎం జె పి స్కూల్లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**- మేజర్ ధ్యాన్ చంద్ మట్టి విగ్రహంతో ఒలంపిక్ జ్యోతితో జయంతి వేడుకలు**
**- గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి వేడుకలుగా తెలుగు వ్యవహారిక భాషా దినోత్సవ వేడుకలు**



**ఆత్మకూరు ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య):** భారత దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ నలుమూలల తమ క్రీడల ద్వారా చాటిచెప్పిన ఘనత మన దేశ క్రీడాకారులది. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో హాకీ క్రీడాకారుడైన మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు తమదైన నైపుణ్యంతో మేజర్ ధ్యాన్ చంద్ యొక్క మట్టిప్రతిమను మరియు ఒలంపిక్ జ్యోతినీ తయారుచేసి వారి యొక్క కళా ప్రదర్శనను నిరూపించుకున్నారు. అలాగే జాతీయ జెండాను మరియు జాతీయ క్రీడా జెండాను ప్రధానోపాధ్యాయురాలైన శ్రీమతి అనిత, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల సమక్షంలో ఎగురవేశారు. అనంతరం ఎన్ సి సి క్యాడెట్స్ ప్రదర్శన నిర్వహించారు. అలాగే ఈ రోజు యొక్క మరొక విశేషం అయిన గిడుగు వేంకట రామ్మూర్తి జన్మదినం ను"తెలుగు వ్యవహారిక భాషా దినోత్సవం"గా జరుపుకుని తన చిత్ర పటానికి పూలమాలతో సత్కరించారు. తెలుగు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ తెలుగు ఉపాధ్యాయురాలు సుహాసిని ఉపన్యసించారు మరియు తదితర ఉపాధ్యాయునిలు పాటలతో, ఉపన్యాసాలతో చక్కగా తమ భావాన్నీ వ్యక్తీకరించారు. అనంతరం విద్యార్థుల యొక్క క్రీడా ప్రదర్శన నిర్వహించారు.






# సుజాత విద్యానికేతన్ హై స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



**హసన్పర్తి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ (సూర్య).** హసన్పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల గురువారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ.. అతి ప్రాచీన ద్రావిడ భాషల్లో అత్యంత ప్రధానమైన భాష మన తెలుగు భాష అని సుమారు 8 కోట్ల మందికి మాతృభాష అని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, యానాం రాష్ట్రాల అధికార భాషగా ఉందని తెలిపినారు దేశ భాషలందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవరాయలు కాలం నుండి ఆదికవి నన్నయ పోతన నేటి ఆధునిక కవులైన దాశరథి కృష్ణమాచార్య, డాక్టర్ సి.నారాయణరెడ్డిల వరకు తెలుగు భాషకు అంతర్జాతీయ స్థాయిలో ఎనలేని ప్రాధాన్యం కల్పించినారన్నారు. కానీ నేడు పాఠశాలలో ఆంగ్ల భాష మోజులో పడి అమ్మ భాష అయినా మన తెలుగు భాషకు ప్రాధాన్యం తగ్గించడం జరుగుతుందని, దానివలన మన తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయని అన్య భాషలు ఎన్ని నేర్చుకున్నా మన మాతృభాషను మర్చిపోవద్దన్నారు. మన మాతృభాషను మర్చిపోతే అమ్మను మర్చిపోయినట్లేనని మన సంస్కృతి విలువలు సాంప్రదాయాలతో మంచి అనుబంధం మాతృభాషతోనే ఏర్పడుతుందని తెలిపారు. కనుక తెలుగు భాష కనుమరుగైగిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వాడిపైఉందన్నారు. అందుకే మన పాఠశాలలో అనేక పర్యావరణహిత విద్యా కార్యక్రమాలలో భాగంగా ఈ సంవత్సరము మన అమ్మ భాష అయినా తెలుగు భాషను పరిరక్షించడానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులచే తెలుగు భాషను నేర్చుకుందాం, తెలుగులోనే మాట్లాడుకుందాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు శతక పద్యాల పోటీ కవితలు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపినారు. నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులతో వర్ణమాల అక్షరాలు ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, రాధా కుమారి, అచ్యుత్ రెడ్డి, అరుణ, సుచిత్ర, సిహెచ్ సంధ్య, జి సంధ్య ప్రవళిక సరిత, దేవిక, అఖిల పాల్గొన్నారు



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



**శాయంపేట, ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య :** మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు తల్లి ఉప్పు సమ్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు జిన్నే మొగిలి, రాయరాకుల మొగిలి శుక్రవారం రాజు ఇంటికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రాజుకు మనోధైర్యాన్ని కల్పిస్తూ ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి కిరణ్, మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, బిజెపి నాయకులు కడారి చంద్రమౌళి, అనుమండ్ల రమేష్, మోరే రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రునికి ఆర్థిక చేయూతనందించిన మిత్రులు



**శాయంపేట, ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య :** తమతోపాటు పదవ తరగతి 1999 - 2000 సంవత్సరంలో చదువుకున్న తోటి స్నేహితుడు ఓనపాకల రాజు తల్లి ఓనపాకల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో విషయం తెలుసుకున్న మిత్రులు 20వేల రూపాయలను ఖర్చుల నిమిత్తం రాజు కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులంతా కలిసి లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజుకు మనోధైర్యాన్ని కల్పిస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్, బాసని భాస్కర్, మార్త సుమన్, బాసని రవి, పొలబోయిన రాజేందర్, మాదారపు సూర్య ప్రకాష్, ఎండి అంకుశావళి, మామిడి మిథున్, కందగట్ల మహేష్, ఏంశెట్టి సురేందర్, పరకాల దేవేందర్, గొట్టిముక్కల సుమన్, నల్లెల్ల ఈరేందర్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి

**- మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ**



**కొడకండ్ల,ఆగస్టు 29 (సూర్య)** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కొడకండ్ల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిందే రామోజి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా ఉండి సర్పంచులను,వార్డు సభ్యులను,ఎంపీటీసీలు, జెడ్పిటిసినిగెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ పేరం రాము, మాజీ రైతుబంధు అధ్యక్షులు దీకొండ వెంకటేశ్వరరావు , ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జిలు బాకీ ప్రేమ్ కుమార్, చెంచు రాజిరెడ్డి, దీకొండ రమేష్, మిట్టపల్లి వీరస్వామి, దేశగాని సతీష్ గౌడ్, దుబ్బాక భాస్కర్ రెడ్డి, భూక్యా మంగ్య, నాయకులు, మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, కుందూరు అమరేందర్ రెడ్డి, ఎండీ షేన్న, దుప్పటి వెంకన్న, కోటగిరి కుమార్, కొంచెం హరీష్, సాయి, అందే వెంకటేష్, శీను నాయిక్, కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేర అక్రమ ఇసుక మొరం తరలింపు

- మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండానే అధిక ధరలకు ఇసుక మొరం అమ్మకాలు
- అక్రమాలకు గతంలో బిఆర్ఎస్
- నేడు కాంగ్రెస్ నేతలు?
- అక్రమాలకు పాల్పడిన పట్టించుకోని అధికారులు
- నడికుడ మండలంలో ఇసుక 4000 మొరం 1000



**నడికుడ ఆగస్టు 29 మేజర్ న్యూస్ సూర్య** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వము ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం ఉచితంగా ఇసుక తక్కువ ధరకు సరఫరా చేయాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించగ నడికుడ మండలంలో అధిక ధరలకు మొరము ఇసుక ఇసుక అమ్మకాలు సాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఇసుక ట్రాక్టర్ కు 4000 మొరానికి 1000 చెప్పుల డాక్టర్ యజమానులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వారికి ఉచితంగా ఇసుక అందజేసేయందును రెవెన్యూ అధికారుల ద్వారా కూపన్లు మంజూరు చేసి వాటితో ఇసుకను రవాణా చేయాలని నిబంధన ఉన్నప్పటికీ ఎలాంటి అనుమతులు లేకుండానే ఇందిరమ్మ ఇండ్ల పేరున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. గత కొద్దిరోజుల క్రితం నడికుడ మండలం నుంచి సమీపంలో గల గుట్టల వద్ద నుండి అక్రమంగా మొరం పరకాల పట్టణానికి రవాణా చేస్తున్నారని సమాచారంతో గ్రామస్తులు మొరం ఎవరి అనుమతితో తరలిస్తున్నారని ప్రశ్నించడంతో జెసిబి ట్రాక్టర్లు అక్కడి నుండి వెళ్లిపోయినట్లు సమాచారం. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని నడికుడ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నడికుడి మండలంలోని రాయపర్తి గ్రామంలో కాంగ్రెస్ నేతలు అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారని రాయపర్తి మాజీ సర్పంచ్ తో పాటు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఆ సందర్భంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం కూడా గ్రామంలో జరిగినట్టు సమాచారం. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సబ్సిడీ ట్రాక్టర్ల రాజకీయ నేతలకు టిఆర్ఎస్ నాయకులకు అందినట్టు గతంలో ఆరోపణలు వినవస్తున్నాయి. రాజకీయ పరపతి ఉన్న నేతలు జెసిబి ట్రాక్టర్ యజమానులు కావడంతో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా అధిక ధరలకు రవాణా చేస్తున్నారని దాంతో ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఇతర మరమ్మతులు కట్టుకునేందుకు ఇసుక అధిక ధరకు రావడంతో నిర్మాణాలు చేపట్టేందుకు ఇబ్బందులు అవుతున్నామని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమంగా ఇసుక రవాణా వాగుల నుండి తవ్వడం మూలంగా భూగర్భ జలాలు అడిగించుకోవడంతో ఎండాకాలంలో వ్యవసాయ బావిలో నీరు లభించగా రైతులు పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక మరో రవాణా ద్వారా అక్రమార్కులకు కాసుల వర్షం గుర్తిస్తుండగా సామాన్యులకు మాత్రం ఇండ్లు కట్టుకునేందుకు జంకే పరిస్థితిలో ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు పాలకులు ప్రభుత్వం నిర్దేశించిన ధరకు ఇసుక మొరం అందించాలని పలువురు కోరుతున్నారు.



# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజం

## - ప్రధానోపాధ్యాయులు జనార్ధన్

**శాయంపేట, ఆగస్టు 29, మేజర్ న్యూస్ సూర్య :** ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది సహజమని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు బాషా ఉపాధ్యాయురాలు గా పని చేస్తున్న ఉదయశ్రీ ప్రభాకర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం మండల కేంద్రంలోని ఎస్వీకెకె ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించారు. ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా



జనార్ధన్ పాల్గొని ఉదయశ్రీ దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతగా పని చేసినప్పుడే గుర్తింపు, గౌరవం వస్తుందని తెలిపారు. అనంతరం రిటైర్డ్ ప్రధానోపాధాయ్యులు వెంకటేశ్వర రావు, అజీముద్దీన్, ఇటీవల ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి పొందిన కాయిత శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తిరుపతి రెడ్డి, ఫలిత శ్రీహరి, సంజీవరెడ్డి, బాసిరి రాజ బాపురావు, ఉపాధ్యాయులు పద్మ, సదానందం,సత్యప్రసాద్ రాము, రాజిరెడ్డి వంశీధర్. కుమారస్వామి రాజేష్ శర్మ 4సావిత్రిలు ఉదయశ్రీ ని ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామానికి చెందిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవస్థాన చైర్మన్ సామల బిక్షపతి, హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్, బాసని సుబ్రహ్మణ్యం, దిడ్డి ప్రభాకర్ లు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలు ఉదయశ్రీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గాంధీనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, మహా అన్నప్రసాద వితరణ





**హసన్పర్తి, ఆగస్టు 29, మేజర్ న్యూస్ (సూర్య)** హాసన్ పర్తి గాంధీనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతిని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున పురోహితులు రమేష్ శర్మ ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారికి శుభదినంగా భావిస్తున్న శుక్రవారం పర్వదినాన మహా విఘ్నేశ్వరుడు యందు కుంకుమ పూజా కార్యక్రమంతో మహిళలు ఒకరికొకరు వాయిద్యాలతో మహాదేవునికి కుంకుమ పూజా కార్యక్రమంతో అభిషేకం నిర్వహించడం జరిగింది. మండప ఆవరణంలో మహా అన్నప్రసాద వితంతరణ కార్యక్రమానికి దాతగా మండల రాజేందర్, సంధ్యారాణి దంపతుల సహకారంతో మహా అన్న ప్రసాద వితంతరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు సుధారాణి ,శ్వేత ,జయప్రద, సోనీ, జయలత, రజిత, పల్లవి, శ్రీజ,దివ్య, విజయ, త్రిలీషా, వైష్ణవి, పద్మ , కవిత వరలక్ష్మి,లావణ్య ,రేణుక, సుజాత, వసంత ,కిరణ్మయి, రమాదేవి, దీప్తి, అనిత, సవిత, సుమలత, కమిటీ సభ్యులు అధ్యక్షులు దీకొండ బిక్షపతి, ఆరెల్లి వెంకటస్వామి, చెన్నూరి శ్రీనివాస్, నల్ల కిరణ్, చెన్నూరి శ్రీకాంత్, ఎలిగేటి వెంకటేశ్వర్లు ఆరెల్లి నాగరాజు, లెక్కల పున్నం, చందర్, ఆడేపు పున్నం చందర్, చేరాల రవీందర్, కుంభాకర్ సాయి, అరవింద్, అఖిల్ ,సన్నీ, సాయి చరణ్, రాహుల్, పవన్, ఓం ప్రకాష్, కళ్యాణ్ ,స్వాత్విక్, రిత్విక్ శివ, భరత్,కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని మహా కుంకుమభిషేకాన్ని, మహా అన్నప్రసాద వితంతర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి దాతలను సత్కరించారు.

# కొత్త పెన్షన్ విధానం వద్దు పాత పెన్షన్ విధానం ముద్దు

## - పిఆర్టియు (టీఎస్) జిల్లా నాయకులు మానుకొండ రమేష్



**కొత్తగూడ ఆగస్టు 29 (మేజర్ న్యూస్ (సూర్య)** పాత పెన్షన్ విధానం ముద్దు, కొత్త పెన్షన్ విధానం వద్దు అని పిఆర్టియు మహబూబాబాద్ జిల్లా నాయకులు మానుకొండ రమేష్ తెలిపారు. సెప్టెంబర్ 1న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం నాడు ఆయన ఒక ప్రకటనను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ స్కీం స్థానంలో సెప్టెంబర్1,2004 నుండి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అప్పటి నుండి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు సీపీఎస్ రద్దు కోరుతూ అనేక విధాలుగా నిరసనలు చేపట్టాయని తెలిపారు. ఈ విషయంపై కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో అనివార్య పరిస్థితుల్లో ఉద్యోగులు ఉపాధ్యాయులు పోరుబాట పట్టాల్సి వచ్చిందన్నారు. అందులో భాగంగా సీపీఎస్ అంతం-పీఆర్టీయూ పంతం అనే నినాదంతో సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ మహా ధర్నా కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్దనిర్వహిస్తున్నమని, ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు ముఖ్యంగా సీపీఎస్ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహా ధర్నా ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా కుంకుమార్చన కార్యక్రమాలు



**పాలకుర్తి ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలంలోని రాజీవ్ చౌరస్తాలో గజానన ఉత్సవ సమితి, గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండప నిర్వహకులు వైట్ల పుండరీకుడు, ఇమ్మడి వీరమణి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సాంస్కృతిక శోభను సమకూరుస్తున్నాయి. ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, పూజ అనంతరం 100 మంది మహిళలతో కుంకుమార్చన ఘనంగా నిర్వహించడం విశేషం. అదేవిధంగా ప్రతీ సంవత్సరం ఈ సమితి ఆధ్వర్యంలో కుంకుమార్చనలు, లలిత సహస్రనామ పారాయణం, అన్నదానాలు ఎంతో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. స్త్రీ శక్తి విశ్వానికి ఆది శక్తి. ఆమెనే గృహానికి లక్ష్మి, సమాజానికి గౌరవం, ధర్మానికి ఆధారం, స్త్రీ గౌరవం ఉన్న చోటే దేవుని కటాక్షం ఉంటుంది" అనే పురాణ వచనాన్ని స్మరించుకుంటూ, ఈ కుంకుమార్చన కార్యక్రమం మరింత ఆధ్యాత్మికతను ప్రేరేపిస్తుందని అన్నారు. భగవంతుని ఆశీస్సులు, కృపాకటాక్షాలు ప్రతి కుటుంబానికీ ఎల్లప్పుడూ లభించాలని మనసారా మహిళలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడం సంతోషదాయకం

### - మండల విద్యాధికారి రామ్మోహన్ రావు



**నర్సింహులపేట,ఆగస్టు29 సూర్య మేజర్ న్యూస్.** గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసి వారిని అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడం హర్షనీయమని మండల విద్యాధికారి రామ్మోహన్ రావు అన్నారు. శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జయపురం గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు నెలకుర్తి వీరారెడ్డిని ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారిణి మందుల శృతిని యూత్ అధ్యక్షుడు బండి రమేష్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ. ధ్యాన్ చంద్ హాకీ క్రీడలో నైపుణ్యమున్న ఆటగాడని, హాకీ నైపుణ్యాన్ని ప్రపంచమంతటా చాటి చెప్పి దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన ఘనత ధ్యాన్ చంద్ దేనని కొనియాడారు. ప్రతి విద్యార్థి క్రీడల మీద మక్కువను పెంచుకొని ఇష్టమైన క్రీడలలో మంచి ప్రతిభను కనబరచాలన్నారు. ఆటలు ఆడడం మూలంగా ప్రతి విద్యార్థి శారీరక దృఢత్వం పెరగడంతో పాటు మానసిక ఉల్లాసాని పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**కేసముద్రం,ఆగస్టు 29:** త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. కేసముద్రం స్టేషన్ లోని బీఆర్ఎస్ మండలపార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ..రానున్న స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీని గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడితే ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో మనమే గెలుస్తామని, ప్రతి గ్రామంలో తమ తమ వార్డులలో ప్రతి ఒక్కరు తమ ఓటర్ లిస్టులను చెక్ చేసుకోండని, ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి ఒక్కరు సైనికుడిలా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండలం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, మాజీ జడ్పీటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి ,మాజీ ఏఎంసీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ , ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు వీరు నాయక్, మాజీ మండల అధ్యక్షులు మోడెం రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సట్ల వెంకన్న ,సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గణపారపు సరిత రమేష్ , ఎన్నమల్ల ప్రభాకర్, ముఖ్య నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిల్లంచర్ల రామారావును పరామర్శించిన డా.అనిల్ గుప్తా,సమ్మిగౌడ్ చిలువేరు



**కేసముద్రం, ఆగస్టు 29:** కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన వ్యాపారవేత్త చిల్లంచర్ల రామారావు సతీమణి సమత అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా శుక్రవారం డాక్టర్ బోనగిరి అనిల్ గుప్తా,గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హైదరాబాద్ ఎల్బీనగర్, గ్రీన్ హిల్స్ కాలనీలోని నివాసానికి వెళ్లి రామారావు,వారి పిల్లలు శ్వేత, శ్రావ్య లను పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో వీరి వెంట శ్రీరాం శెట్టి రఘు, భవిరిశెట్టి శ్రీనివాస్, మాలే శ్రీనివాస్, భవిరిశెట్టి రాజేశ్వరరావు,శ్రీరంగం ఉపేందర్, మాలే కాళినాథ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**కేసముద్రం, ఆగస్టు 29:** కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థు లు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నా రు. కార్యక్రమాన్ని తెలుగు విభాగాధిపతి సోమ ప్రవీణ్ ప్రారంభించి, భాషా ప్రాధాన్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం. గిడుగు వెంకటరామమూర్తి జయంతిని పురస్కరించు కొని జరుపుకునే తెలుగు భాషా దినోత్సవం మనందరికీ గౌరవదినం" అని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజు మాట్లాడుతూ..మన భాషను కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి విద్యార్థి బాధ్యత అన్నారు. ఇతర భాషలను నేర్చుకోవడం లో తప్పు లేదు కాని మన తెలుగు మాధుర్యాన్ని మరిచిపోవద్దు" అని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కవితలు, వ్యాసాలు, ప్రసంగాలతో తెలుగు భాషా వైభవాన్ని ప్రతిబింబించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, చింతేటి మైసయ్య, గడిదెల రాజు, అలువాల యాదగిరి , మహమ్మద్ మున్ని, డాక్టర్ జి. రమేష్, ఎస్. రవి, బి. మంజుల, కె. రమాదేవి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రాజును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**భీమదేవరపల్లి, ఆగస్టు 29(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఎస్ఐ రాజుకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేసే కర్తవ్యానికి ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం ఎస్ఐ రాజు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి భయం లేకుండా గ్రామాల్లో ఏమి జరిగిన పోలీసులకు సమాచారం ఇచ్చే విధంగా నాయకులు సహకారం అందించాలని ఆయన అన్నారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు రఘునాయకుల వెంకటరెడ్డి, మాడుగుల గోపి, ఒద్దుల సంపత్, భీమ్ రెడ్డి, లింగం, సదానందం, ప్రభాకర్, హరీష్ నేత తదితరులు ఉన్నారు.

# దేశ భాషలందు తెలుగు లెస్స

**- ప్రిన్సిపాల్ పరశురాములు**
**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు**



**గూడూరు ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య):** దేశభాషలందు తెలుగు లెస్స అని ప్రిన్సిపాల్ పరశురాములు అన్నారు,శుక్రవారం రోజున తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి ఆగస్టు 29 ని తెలుగు భాషా దినోత్సవంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని కళాశాలలో ప్రిన్సిపాల్ పరుశరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పరశురాములు మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాషకు గొప్పతనాన్ని, తెలుగు భాషని గ్రాంథిక భాష నుండి వ్యవహారిక భాషగా మారడానికి కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు గొప్పతనాన్నిగురించి విద్యార్థులకు తెలియజేశారు, అనంతరం కళాశాల తెలుగు అధ్యాపకులు జె మహేందర్ ని ప్రిన్సిపాల్ పరుశరాములు అధ్యాపక అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించినారు. అనంతరం తెలుగు అధ్యాపకులు మహేందర్ మాట్లాడుతూ తెలుగు వారు అందరం కలుసుకున్నప్పుడు తెలుగులోనే మాట్లాడుకోవడం , ఉత్తర ప్రత్యుత్తరాలు శుభాకాంక్షలు తెలుగులోనే పంపుకోవడం జరగాలని ఇతర భాషలను నేర్చుకోవాలని ఇతర భాషలు నేర్చుకుంటూ మన మాతృభాషను మన మాతృభాష ను తక్కువ చేసి చూడకూడదని మాతృభాష గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ అమ్మని గౌరవించాలి అమ్మ భాష తెలుగును మనమందరం గౌరవించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు శ్రీధర్ సింగ్, గీతా మేడం, రమేష్, కృష్ణ, అనురాధ, సతీష్, రవికుమార్, మమత, శ్రీనివాస్, సుధీర్, వెంకటయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉద్యమకారుల ఫోరం జిల్లా సలహాదారుడుగా సమ్మెట సమ్మయ్య గౌడ్



**నర్సింహులపేట,ఆగస్టు29 సూర్య మేజర్ న్యూస్.** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా ముఖ్య సలహాదారుడుగా మండల కేంద్రానికి చెందిన సమ్మెట సమ్మయ్య గౌడ్ ఎన్నికయ్యారు. ఎన్నికైన సమ్మయ్య గౌడ్ శుక్రవారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమ కారులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా 250 గజాల ఇంటి స్థలం 25 వేల పింఛన్ అమలు చేయాలని, ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాసరావు,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్,అధికార ప్రతినిధి చల్ల వెంకన్న,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడిసెట్టి గణేష్,నాయిని శ్రీనివాస్ రెడ్డి,అన్నపురం వెంకన్న,కొండ వెంకన్న, తాళ్ల మల్లయ్య,ఎలగందుల శ్యాంసుందర్,ఎండి ఖాజామియా,మిడతపల్లి వెంకన్న ఉద్యమకారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వినాయక ఉత్సవాల్లో డీజేలు వాడొద్దు: ఎస్ఐ రాజు



**భీమదేవరపల్లి, ఆగస్టు 29(మేజర్ న్యూస్ సూర్య):** వినాయకుడి నిమజ్జనోత్సవాల్లో భాగంగా ఊరేగింపు సమయంలో డీజేలకు అనుమతి లేదని ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపారు. శుక్రవారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో భీమదేవరపల్లి మండలంలోని డీజే యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ వినాయక నిమజ్జన ఊరేగింపు సమయంలో డీజే లకు అనుమతి లేదని, ఎవరైనా రూల్స్ అధిగమిస్తే డీజే లను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెరువులు, వాగుల వద్దకు చిన్నపిల్లలను తీసుకుపోరాదని, నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం డీజే యజమానులను ముందస్తు బైండోవర్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన పిడి





**తరిగొప్పుల ఆగస్టు 29 మేజర్ న్యూస్ సూర్య** ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని జనగామ జిల్లా ఇందిరమ్మ గృహ నిర్మాణ పిడి మరియు డి ఈ అన్నారు తరిగొప్పుల మండలంలోని అక్క రాజు పల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని ఏమైనా ఇబ్బందులు తలెత్తితే దృష్టికి తీసుకువస్తే సమస్యను స్కరిస్తామని వారు హామీ ఇచ్చారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా పనులు పూర్తిచేసేలాగా సంబంధిత అధికారులకు సలహాలు సూచనలు అందించారు వారి వెంట ఇందిరమ్మ ఏయి ఎంపీడీవో దేవేందర్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శులు భాగ్యలక్ష్మి రత్న పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ నీరుకుళ్ళ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు డొనేట్ చేసిన ఎన్ఆర్ఐలు

**- దాతలను స్వాగతించి కృతజ్ఞతలు తెలిపిన ప్రధానోపాధ్యాయురాలు నిర్మల**



**ఆత్మకూరు ఆగస్టు 29, మేజర్ న్యూస్ (సూర్య):** సామాజిక సేవకు అంకితభావంతో, శుక్రవారం రోజున నీరుకుళ్ళ జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఎన్ ఆర్ ఐ పోలిశెట్టి చంద్రశేఖర్, విజయ్ కృష్ణ స్కూల్ బ్యాగులు డొనేట్ చేశారు. ఈ కార్యక్రమానికి వారి మిత్రులు సిద్ధార్థ, అవదానుల రమేష్ (యుఎస్)సహకరించగా, దహగం రమేష్ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలునిర్మల మాట్లాడుతూ “విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి సహాయం ఎంతో ప్రేరణనిస్తుంది. చిన్న సహాయం కూడా పిల్లల జీవితంలో పెద్ద మార్పు తీసుకురాగలదు. స్కూల్ బ్యాగులు అందజేసిన ఎన్నారై దాతలకు, సహకరించిన మిత్రులకు మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తొ ఉపాధ్యాయులు సుకన్య, పుష్ప, రమేష్, జయమ్మ, టీ.సంజీవ్ కుమార్, కోటి సురేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా మహాగణపతికి ముస్లీం దంపతుల అర్చన



**నర్సింహులపేట,ఆగస్టు29 సూర్య మేజర్ న్యూస్** కులమతాలకు అతీతంగా మహాగణపతికి ముస్లిం దంపతుల అర్చన. శుక్రవారం మండలంలోని పెదనాగారం గ్రామానికి చెందిన రఫీ దంపతులు మహాగణపతికి అర్చన చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో అన్ని మతాలు ఒక్కటే అనే భావంతో ప్రజలందరూ కలిసిమెలిసి జీవిస్తారు.మత సామరస్యాన్ని చాటి చెబుతూ.మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం గ్రామంలో హిందువులు ఘనంగా జరిపే గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రెండో రోజు గ్రామానికి చెందిన రఫీ అనే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అన్ని మతాల సారం ఐక్యమత్యమనే భావనను తెలియజేస్తూ వినాయక చవితి పండుగల్లో తాము పాల్గొని స్వామివారికి పూజలు చేశామని రఫీ దంపతులు తెలిపారు.

# తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు బాలశిక్ష పుస్తకాన్ని అందజేసిన హెడ్ కానిస్టేబుల్ జి జయరాజు

**కాజీపేట ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య)** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ సోషల్ వెల్ఫేర్ స్కూల్ మరియు బాలుర కళాశాలలలో పెద్దబాలశిక్ష పుస్తకాలను పంపిణీ చేసిన జి జయరాజ్. కాజీపేట మండలం పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సామాజికవేత్త, రక్తదాత, సైక్లిస్ట్ జి జయరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంగ్లీష్ (ఆంగ్ల) మోజులో పడి కన్నతల్లి లాంటి తెలుగు భాష కనుమరుగవుతుందని భావించి సోషల్ వెల్ఫేర్ విద్యార్థులకు ద్వారా పూర్వ వైభవాన్ని తేవాలని నా వంతు కృషిగా విద్యార్థులకు పెద్దబాలశిక్ష పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. నేను విద్యార్థి దశలో ఉన్నప్పుడు నా గురువుగారైన నరసింహరెడ్డి సారు నాకు పెద్దబాలశిక్షను ఇచ్చి ఈ పుస్తకాన్ని పూర్తిగా చదివితే గ్రాడ్యుయేషన్ చదివినంత మేధస్సు మనకు వస్తుందని చెప్పేవారు. ఆనాటి నుండి నేను శ్రద్ధగా పెద్ద




బాలశిక్ష చదివి నా స్నేహితుల చేత కూడా చదివింప చేసేవాడిని. ఇప్పటికీ కూడా సందర్భాన్ని బట్టి నేను విధులు నిర్వహించే చోట్ల ఉన్న చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలలో నీ విద్యార్థులకు పెద్ద బాలశిక్షను అందిస్తూ ఉంటాను. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ బి కుమారస్వామి తెలుగు పండిత్ ఏ జ్యోతి మరియు ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు పెద్దబాలశిక్షను అందించడం జరిగింది.

# సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు పనిచేయాలి



## - ఎమ్మెల్యే కోరం కనకయ్య

**గార్ల అగష్టు 29 మేజర్ న్యూస్ ( సూర్య )** ప్రభుత్వ శాఖల అధికారులు సమయపాలన పాటిస్తూ సమన్వయం తో పని చేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం స్థానిక రైతువేదిక భవనంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం మండలం లోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వైద్యం విద్యుత్, వ్యవసాయ శాఖల అధికారుల పనితీరు పై పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రతి ప్రభుత్వ అధికారి ప్రజాల కు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారించే దిశగా పని చేయాలని ప్రజలను ఇబ్బంది పెట్టె విధంగా వ్యవహరించరాదన్నారుఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మండల అధ్యక్షులు ధనియాకుల రామరావు తహసీల్దార్ శారాధ ఎంపీడీఓ మంగమ్మ సీఐ రవికుమార్ ఎస్ ఐ రియాజ్ పాషా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాల అదుపుకు సీసీ కెమెరాల పాత్ర కీలకం

## - వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య

**దేవరుప్పుల ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య):** సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయమని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య అన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఫర్టిలైజర్ షాపుల యజమానులు, బంగారం షాపుల యజమానులను శారువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా



ఏసీపీ నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా క్రైమ్ రేటు తగ్గించవచ్చని, నేరాలు అదుపులోకి వస్తాయని, ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులకు సమానమని ఏసీపీ పేర్కొన్నారు. సీసీ కెమెరాలు లేని గ్రామాలలో సీసీ కెమెరాలు ఉండి పనిచేయని గ్రామాలలో ఆయా గ్రామ ప్రజలు వ్యాపారస్తులు ప్రజా ప్రతినిధులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ జానకిరామ్ ఎస్సై సృజన్ కుమార్ సిబ్బంది వ్యాపారస్తులు గ్రామప్రజలు పాల్గొన్నారు.



# గణనాథుని మండపంలో సత్యనారాయణ వ్రతం

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో గణనాథ సేవలు



**నెల్లికుదురుఆగస్టు,29,మేజర్ న్యూస్(సూర్య)** మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం( ముత్యాలమ్మ గుడి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలో శుక్రవారం సతి సమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఏర్పాటు చేశారు. వేద పండితులు వెలకూచి కన్న వేద మంత్రాలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆకుల వెంకన్న జ్యోతి, సలుగు వీరేష్ నాగజ్యోతి,వెంకన్న సులోచన, శ్రీనివాస్ కల్పన,పులి వెంకన్నఆలియా,రాము అంజలి, విష్ణుమూర్తి వెంకటమ్మ,ఆకుల సోమయ్య కోమల, సలుగు ఐలమ్మ రామచంద్ర,ఎనబోతులభాస్కర్ రాధిక దంపతులు పూజలు నిర్వహించారు

# ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**గూడూరు ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య):** గూడూరు మండలానికి చెందిన 15 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం రోజున మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతులు మీదుగా అందజేశారు, ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్,గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల కార్యదర్శి సూర గంగయ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాస మల్ల రాములు,మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



**నెల్లికుదురు ఆగస్టు29 మేజర్ న్యూస్(సూర్య)** ఉప్పలయ్య మరణాన్నితట్టుకోలేకపోతున్నామని బాల్య స్నేహితులుచింతించారు.శుక్రవారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన గాద ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తనతో పాటు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న 1999-2000 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించి, 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉప్పలయ్యతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని చింతించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో జెల్లఉపేందర్, హెచ్ వెంకటేష్,గార ఉపేందర్,బింగిశంకర్,ఎన్ ఐలయ్య,కె ఈశ్వర్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

**- బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**



**దేవరుప్పుల ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఇంచార్జిలు మండల ముఖ్య నాయకులతో మండల బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపాకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది, కావున పార్టీ నాయకులు ఓటర్ లిస్ట్ పట్టుకొని గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి ఓటు హక్కు ఉందో లేదో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు ఇన్చార్జీలు సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి ఎండి కాసీమ్ కూతాటి నరసింహులు అనంతోజు కృష్ణమూర్తి తాటిపెల్లి మహేష్ బస్వ వెంకన్న దుబ్బాక రత్నాకర్ రెడ్డి కారుపోతుల బిక్షపతి గండిపల్లి యాకయ్య తోటకూరి క్రిష్టయ్య లొడంగి వెంకటేశ్వర్లు మేకపోతుల నరసింహులు గేమా నాయక్ బాష్పాక అబ్బయ్య గొడిశాల మల్లేష్ నక్క రమేష్ తోటకూరి దశరథ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మేడ విద్యాసాగర్ సులుగూరి మహేష్ తాళ్లపల్లి మహేష్ బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మధు గుండె రమేష్ మేడ దయాకర్ వడ్లకొండ వినయ్ కారుపోతుల గిరి వంగ అర్జున్ పానుగంటి కృష్ణ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# 32 కిలోల గంజాయి ని తరలిస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులను పట్టుకున్న కాజీపేట జి ఆర్ పి పోలీసులు

**కాజీపేట ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య)** కాజీపేట జంక్షన్ రైల్వే స్టేషన్ లో ఎం అభినవ్ ఎస్ఆర్పి కాజీపేట ఆర్పిఎఫ్ అతని యొక్క సిబ్బందితో రైళ్లు మరియు ప్లాట్ఫారం పైన తనిఖీలు చేస్తుండగా ఒకటో నెంబర్ ప్లాట్ఫారం లిఫ్ట్ దగ్గరికి చేరుకోగానే ముగ్గురు వ్యక్తులు పోలీస్ వారిని చూసి అనుమానస్పదంగా భయపడుతుండగా వారిని పట్టుకుని పోలీస్ పద్ధతిలో ప్రశ్నించగా వారిది ఒరిస్సా రాష్ట్రంలోని ఛత్రపూర్ అని ధరంధీర్ నాయక్ రామ్ బెహరా నమిత బెహరా అని మహారాష్ట్రలోని దాదర్ కు గంజాయిని రవాణా చేస్తూ రైలు నెంబర్ 11020 కోణార్క్ ఎక్స్ప్రెస్ ద్వారా ప్రయాణం చేసి కాజీపేట రైల్వే స్టేషన్ కు చేరుకున్నారని వారు గంజాయి ట్రాన్స్పోర్ట్ చేస్తున్నామని చెప్పగా వెంటనే ఇద్దరి పంచుల సమక్షంలో ముగ్దురు ముగ్గురు వ్యక్తుల వద్ద గల ఎరుపు ఆకుపచ్చ రంగు గల రెండు లగేజీలలో తనిఖీలు చేసి పరిశీలించి చూడగా గోధుమ రంగు టేపు చుట్టిన 16 ప్యాకెట్లలో గంజాయి ఉన్నట్లు గుర్తించిన ఎస్సై సంబంధిత ఇన్వెస్టిగేషన్ కిట్టు తన యొక్క సిబ్బంది ద్వారా తెప్పించుకొని చూడగా ఒక్కొక్క ప్యాకెట్లలో సుమారుగా రెండు కిలోల గంజాయి ఉన్నట్లుగా



మొత్తం 16 ప్యాకెట్లలో 32 కిలాల గంజాయిని స్వాధీనం చేసుకొని, నిందితుల దగ్గర ఉన్న రెండు సెల్ఫోన్లను వారి ప్రయాణం టికెట్లు మరియు ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. జి ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ ఈ నేరస్తులను మరియు కేసుకు సంబంధించిన గంజాయి, సెల్ఫోన్స్, ప్రయాణ టికెట్, వారి ఆధార్ కార్డులను కాజీపేట ఆర్పిఎఫ్ ఎస్ హెచ్ ఓ కు వస్తువులను మరియు దరఖాస్తును అందజేయడం అందజేశారు. దరఖాస్తుల స్వీకరించిన ఆర్పిఎఫ్ ఎస్ హెచ్ ఓ. సిఆర్. నెంబర్ 107/2025 యు/ఎస్ 8(సి). ఆర్/డబ్ల్యు 20 (బి) 2 (సి) ఎన్ డి పి ఎస్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేశారు. ఈ నేరస్తులను వి నరేష్ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ అరెస్టు చేసి చట్టపరమైన ఫార్మలిటిస్ పూర్తి చేసిన తర్వాత వారిని జ్యూడిషియల్ రిమాండ్ కోసం కోర్టులో హాజరు పరిచారు గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన వి నరేష్ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ ఎం అభినవ్ ఎస్ ఐ ఆర్ పి ఎఫ్ వారి సిబ్బందిని ఐపీఎస్ అధికారిని జి చందనా దీప్తి రైల్వే ఎస్పీ మరియు డి.ఎస్.పి రైల్వే టి కృష్ణకర్ అభినందించారు.

# ఆర్టీసీ నర్సంపేట డిపో సీఐగా రాజశేఖర్

**- మొక్కను అందించిన బీసీ ఉద్యోగులు**

**నర్సంపేట ఆగస్టు 29 మేజర్ (న్యూస్) సూర్య :** ఇటీవల ఆర్టీసీ నర్సంపేట డిపో సహాయ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన కె. రాజశేఖర్ కు శుక్రవారం నర్సంపేట డిపోకు చెందిన బీసీ సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ లో బస్సు భవన్ లో గత కొంత కాలంగా పని చేస్తున్న కె. రాజశేఖర్ ఇటీవల బదిలీపై ఆర్టీసీ నర్సంపేట డిపోకి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్ వరంగల్ -1 డిపోకి బదిలీపై వెళ్లారు. కాగా డిపోకు చెందిన బీసీ ఉద్యోగులు రాజశేఖర్ కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిపోకు చెందిన బీసీ ఉద్యోగులు ఉద్యోగరీత్యా ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని మరియు ప్రోత్సాహం, సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు రాజశేఖర్ ను కోరగా సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు, ఏడీసీ మంచిగ మల్లికార్జున్, సముద్రాల రవీందర్, బొడిగె రాజు, ఆకుల వనిత, శ్రీరామోజు రవీంద్రచారీ, బూర ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## మెడికల్ షాప్ ను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



**గూడూరు ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య):** శుక్రవారం రోజున మండల కేంద్రంలో నూతన మెడికల్ షాప్ ను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,సీనియర్ పాత్రికేయులు వార్త సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్లేట్ల పంపిణీ



**భీమదేవరపల్లి, ఆగస్టు 29(మేజర్ న్యూస్ సూర్య):** సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవాభావం పెంపొందుతుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఇటీవల మరణించిన తన స్నేహితుడు ఈరాళ్ల శ్రీనివాస్ జ్ఞాపకార్థం విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, ఏకెవిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్, జాలి ప్రమోద్ రెడ్డి, శ్రీనాథ్, రాజు, అజయ్ తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కష్టపడాలి

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు**





**దేవరుప్పుల ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని నీర్మాల,విరామరాజుపల్లి గ్రామాల కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా ఉండి సర్పంచులను, వార్డు సభ్యులను, ఎంపీటీసీలు, జెడ్పిటిసిని గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఎస్సీ,ఎస్టీ, బీసి, మైనార్టీ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్, భూక్య సజ్జన్, ఎండి గులాం రసూల్ మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ ఎస్ యు అధ్యక్షుడు కొంగరి ఉమేష్, మండల నాయకులు ఓడపెల్లి రవి, తోటకూరి పాండుకృష్ణ, మండల యూత్ నాయకులు మొగుళ్ళ హరీష్, పులిగిల్ల అఖిల్, దౌపాటి నరసయ్య, వంగ దశరథ, నీర్మాల, రామరాజుపల్లి గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామా ఇన్చార్జీలు నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 29:** బయ్యారం మండల కేంద్రంలో స్థానిక రైతు వేదికలో స్థానిక తహశీల్దార్ నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా 13 కళ్యాణ లక్ష్మి చెక్కులను 33 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డా నాటి నుండి మండలంలో ఇప్పటివరకు కళ్యాణ లక్ష్మి చెక్కుల మంజూరిలో సుమారు 2 కోట్ల 22 లక్షల 25 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు.మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు.యూరియా పంపిణీలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షత చూపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎంపీడీఓ విజయ లక్ష్మి,మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్,భూక్య ప్రవీణ్ నాయక్,తమ్మిశెట్టి వెంకటపతి, సూరం సుధాకర్ రెడ్డి,ఏనుగుల రాకేష్, చెరుకుపల్లి నరసయ్య,నాగరాజు,గట్ల గణేష్,చల్లా సురేష్,తొట్టి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వానకొండయ్య దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరు

## - ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**దేవరుప్పుల ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలోని శ్రీ వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై హైదరాబాద్ లోని పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తన నివాసంలో ఏండోమెంట్స్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో చేపట్టబోయే పనులను కళ్యాణ మండపము, అన్నదాన సత్రం, పనులను తక్షణమే ప్రారంభించి, ఆలయాన్ని భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఎండోమెంట్స్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వానకొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం కడవెండి గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకని, భక్తులు అధిక సంఖ్యలో దర్శనానికి వచ్చే దృష్ట్యా ఆలయ ప్రాంగణంలో మౌలిక వసతులను త్వరగా పూర్తి చేయాలని, రహదారి సౌకర్యాలు, దీపాలంకరణ, తాగునీటి సౌకర్యం వంటి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలి అని సూచించారు.

# నానో యూరియా వాడకంపై అవగాహన పెంచుకోవాలి ఏడిఏ శ్రీపాల్




**కాటారం, ఆగస్టు 29, మేజర్ సూర్య న్యూస్:** నానో యూరియా వాడకంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మహాదేవపూర్ ఏడిఏ శ్రీ పాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని క్రాంతికుమార్ ఫెర్టిలైజర్ షాప్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియా ఉపయోగాలు తెలుసుకున్న రైతు అనుముల రాజబాబు 10 లీటర్ల నానో యూరియా కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నానో యూరియా పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని, దిగుబడి పెరుగుతుందన్నారు. మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలు పండించడానికి నానో యూరియా దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం పిఎసిఎస్ , ప్రైవేట్ ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో పూర్ణిమ, ఏ ఈ ఓ రాజన్న, పిఎసిఎస్ సీఈవో ఎడ్ల సతీష్, పాల్గొన్నారు.

# కేంద్రం తెస్తున్న చట్టాలపై విస్తృతమైన చర్చ జరగాలి

## - నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగష్టు 29.** కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తెస్తున్న కీలక బిల్లు నేపథ్యంలో దేశంలో చోటు చేసు కుంటున్న పరిణామాలు ప్రజా స్వామ్య భవిష్యత్తుపై తీవ్ర ఆందో ళన కలిగిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ అన్నారు. అవినీతిని అరికట్టడము ఎంత అవసరమో ప్రజాస్వామ్య రక్షణ అంతే ముఖ్యమని విశ్వసి స్తున్నామని తెలిపారు.ఈ నేపథ్యంలో బిల్లులు,చట్టాలు వేగంగా పాస్ చేయకుండా విస్తృతమైన చర్చ చేయాలని సూచించారు.ప్రజాచర్చ చేయకుండా చట్టాల రూపొందించడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకతను పాటించాలన్నారు. పార్లమెంట్లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లులో 30 రోజులు జైలు శిక్ష అనుభవిస్తే 31వ రోజు ప్రజా ప్రతినిధి పదవి పోయినట్లేనని అన్న ప్రతిపాదన ఆందోళనకు గురి చేస్తుందన్నారు.ఈ ప్రతిపాదన రాజకీయ ప్రత్యర్థులపై ఆయుధంగా ఉపయోగించే ప్రమాదం ఉందన్నారు.గవర్నర్లు తమ రాజ్యాంగ పరిమితులను మించి ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని దీనిపై సుప్రీంకోర్టు తిరిగి ప్రశ్నించడం దేశ ప్రజలలో ఆలోచన రేకెత్తించే పరిణామన్నారు.ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ బలం కాపాడితేనే దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు.అవినీతిని అరికట్టడం ఎంత అవసరమో ప్రజాస్వామ్య రక్షణ అంతే ముఖ్యం అన్నారు.అవినీతి నిరోధం పేరుమీద స్వేచ్ఛను అనగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రశ్న తలెత్తకుండా పాలకులు సమన్వయంతో పరిపాలన సాగించాలని చెరుకుపల్లి నరేందర్ అభిప్రాయపడ్డారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్ యస్ జెండా ఎగరేయ్యాలి

## - పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్



**పాలకుర్తి ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య)** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి మండలంలోని ప్రతి గ్రామంలో బి.ఆర్.యస్ పార్టీ గెలుపు దిశగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల పార్టీ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల క్లస్టర్ ఇంచార్జ్ లతో త్వరలో జరగబోయే స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ యస్ పార్టీ గెలుపు దిశగా అన్ని గ్రామల పార్టీ కుటుంబ సభ్యులందరు కలిసి కట్టుగా పనిచేయాలి అని ఆయన పిలుపు ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల వ్యతిరేక పార్టీ, అన్నారు.పాలకుర్తి మండల రైతన్నలు యూరియా కోసం అవస్థలు పడుతున్న కూడా పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీల లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు..ఇచ్చినా 6 గ్యారెంటీలు తుంగలో తొక్కి పూట కొక్క మాట మారుస్తు కాలం గడుపుతున్న రన్నారు!! కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీలు,ఏ ఒక్క గ్యారంటీ నేరవేర్చింది లేదన్నారు.ఏ ఊరికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులపైన ప్రజలు తిరుగబడుతున్నరన్నారు. ఇందిరమ్మ ఇండ్ల,వంటి కార్యక్రమాలు స్థానిక సంస్థల స్టంట్ లు అని కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారన్నారని ఆయన అన్నారు. ??మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు పాలకుర్తి మండలంలోని అన్ని గ్రామలలో చేసిన అభివృద్ధి పనులే బి. ఆర్. యస్ పార్టీని గెలిపిస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస రావు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు,పాలకుర్తి సొసైటి వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్లఎల్లయ్య,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడుకదుదుల కరుణాకర్ రెడ్డి, ,మండల నాయకులు జరుపుల బాలు నాయక్,పుస్కూరి కళింగరావు,కత్తి సైదులు,గర్వందుల మల్లేష్,బానోత్ మహేందర్ నాయక్,లాకావత్ వెంకట్ నాయక్,జోగు గోపి,బీబల్లి రవి వర్మ, లాకావత్ సురేష్ నాయక్,గూడ దామోదర్, కారుపోతుల వెంకటయ్య,జంపాల అంజయ్య,గూడ రాఘవులు,నక్క నాగన్న,వేణు రావు, తాడేం రవి,పర్శరాములు,అన్ని గ్రామల ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ లు మరియు అన్ని గ్రామాల ఇంచార్జులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సోషల్ మీడియా,నాయకులు పాల్గొన్నారు..